Follow: @mahaadaily
30-01-2025

# మహా పత్రిక

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 34 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## భారత్‌లో స్థిరమైన వృద్ధి

**ఆర్థికసర్వేలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్తె లుగు రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం తగ్గుతోంది**

**వేగంగా ఎదుగుతున్న హైదరాబాద్ నగరం**

**ఢిల్లీ,**

మహా 202627 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి రేటు 6.8 నుంచి 7.2 శాతం మధ్య ఉంటుందని కేంద్రం అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ 20262027కు భారత్‌లో స్థిరమైన వృద్ధి నమోదవుతుందని సర్వే అంచనా వేసింది. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 202526 ఆర్థికసర్వేను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలోనే కేంద్ర ఆర్థిక సర్వేలో తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రస్తావించారు. తెలుగు రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం ఏటా తగ్గుతూ వస్తోందని పేర్కొంది. 202223 నుంచి 202526 వరకు ద్రవ్యోల్బణం భారీగా తగ్గినట్లు కేంద్రం పేర్కొంది. ముఖ్యంగా తెలంగాణలో ద్రవ్యోల్బణం 8.61 నుంచి 0.20 శాతానికి పడిపోయినట్లు పేర్కొంది.

మిగతా 2లో

టాప్ న్యూస్

### జంక్ ఫుడ్ ప్రకటనలపై నిషేధం



**.. ఆర్థిక సర్వే కీలక ప్రతిపాదనలు**

02

### తదుపరి ప్రధాని ఎవరంటే..?



**మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో సంచలనం**

02

### ఈసారి ఏపీ రికార్డు బడ్జెట్టు



**.3.5లక్షల కోట్లతో సంచలనం?**

02



## రాహుల్, ఖర్గేలతో శశిథరూర్ భేటీ

**మేమంతా ఒక్కటే' అంటూ శశి థరూర్ క్లారిటీ**

**ఢిల్లీ, మహా**

గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, అసంతృప్తితో ఉన్నారనే వార్తల మధ్య సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలతో అత్యంత కీలకమైన సమావేశం నిర్వహించారు. భేటీ అనంతరం బయటకు వచ్చిన థరూర్, "అంతా బాగుంది. పార్టీ నాయకత్వంతో నాకు ఎలాంటి విభేదాలు లేవు. మేమంతా ఒకే మాటపై ఉన్నాం. కలిసి ముందుకు సాగుతాం" అని ప్రకటించారు. ఈ కీలక సమావేశం పార్లమెంట్ భవన సముదాయంలోని మల్లికార్జున ఖర్గే ఛాంబర్‌లో జరిగింది. సుమారు గంటకు పైగా ఈ భేటీ కొనసాగింది. ఇందులో రాహుల్, ఖర్గేలతో పాటు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. తమ మధ్య ఉన్న మనస్పర్ధలు, కేరళ రాజకీయాలు, పార్టీ వ్యూహాలపై వారు కూలంకషంగా చర్చించారు. "మా ఇద్దరు అగ్రనేతలతో చర్చలు జరిపాను. సమావేశం చాలా నిర్మాణాత్మకంగా, సానుకూలంగా జరిగింది" అని థరూర్ మీడియాకు వెల్లడించారు.

## సునేత్ర పవార్‌కు డిప్యూటీ సీఎం పదవి..?

**మహా:** విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం చెందిన నేపథ్యంలో ప్రస్తుతం ఖాళీ అయిన ఆయన పదవిని ఎవరు స్వీకరిస్తారనే చర్చ జరుగుతోంది. అజిత్ సతీమణి సునేత్ర పవార్‌ను డిప్యూటీ సీఎంగా ఎంపిక చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె రాజ్యసభ ఎంపీగా ఉన్నారు.

మిగతా 2లో



# వనదేవతలకు.. కోటి దండాలు

## మేడారానికి పోటెత్తిన జనం

**కోటిమందికి పైగా దర్శించుకున్న భక్తులు**

**పచ్చని అడవిలో.. భక్తి పారవశ్యం గద్దె పై కొలువుతీరిన సమ్మక్క**

**మొక్కులు చెల్లించు కున్న డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు**

**వరంగల్ మహా;**

పచ్చని అరణ్య మంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. వన జాతరలో వెలసిన ఆధ్యాత్మిక శక్తి మేడారం, గిరిజన గుండెల్లో కొలువున్న వన దేవతలు సమ్మక్క, సారలమ్మ . శ్రీ సమ్మక్క, సారలమ్మ మేడారం మహా జాతర సందర్భంగా గురువారం సాయంత్రం ప్రభుత్వ లాంఛనాలతో ఆదివాసి సాంప్రదాయాల నడుమ గిరిజన పూజారులు రహస్య పూజలు నిర్వహించిన అనంతరం సమ్మక్క తల్లి గద్దె పై కొలువు తీరింది. ఇప్పటి వరకు కోటిమందికి పైగా భక్తులు వన దేవతలను దర్శనం చేసుకున్నారని అధికారులు అంచనా వేసారు. కోరిన కోర్కెలు తీర్చే కోట్లాది భక్తుల కొంగు బంగారం మేడారం లోని శ్రీ సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను భక్తుల నీరాజనాలు, శివసత్తుల మధ్య భక్తులు దర్శించుకున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం ఉదయం సమ్మక్క సారలమ్మలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వన దేవతలను దర్శించుకోవడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులు, పిసిసి చీఫ్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దంపతుల తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ మేడారం చేరుకోగా ఆదివాసీ సాంప్రదాయ కళాకారుల నృత్య ప్రదర్శన ద్వారా మంత్రులు దనసరి అనసూయ (సీతక్క), పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు. శ్రీ సమ్మక్క, సారలమ్మ లకు నిలువెత్తు బంగారం తో అమ్మవార్లకు మొక్కులు సమర్పించి సమ్మక్క సారలమ్మ లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిగతా 2లో

## కేసీఆర్‌కు బిగ్ షాక్

**ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారిస్తామని సిట్ నోటీసులు**

**నందినగర్ లోని ఇంట్లో నోటీసులు అందించిన అధికారులు**

**ఇపుడు బిజీ.. మరో రోజు ఎర్రవెల్లికి రండి - సిట్ కు కేసీఆర్ రిప్లయ్**



హైదరాబాద్, మహా : ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సిట్ నోటీసులు జారీ అయ్యాయి. శుక్రవారం విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. నందినగర్ లోని ఆయన నివాసంలో ఈ నోటీసులు అందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడుగా ముందుకెళ్తోంది. ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావును విచారించగా... తాజాగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు కూడా నోటీసులు జారీ చేసింది. గురువారం నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన సిట్ అధికారులు నోటీసులు అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణ చేస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు.

మిగతా 2లో



## మేడిగడ్డ బ్యారేజ్‌కు కేంద్రం రెడ్ అలర్ట్

**కేటగిరి-1 ప్రమాదకర డ్యామ్‌గా మేడిగడ్డ గుర్తింపు**

**గతేడాది వర్షా కాలంలో తనిఖీల్లో ప్రాజెక్టు లోపాలు గుర్తింపు**

**దేశంలోని మూడు అత్యంత సమస్యాత్మక ప్రాజెక్టుల్లో మేడిగడ్డ**

02



## నల్లగొండ బిజెపిలో వర్గపోరు

**పిల్లి రామరాజు యాదవ్ వర్సెస్ నాగం వర్షిత్ రెడ్డి..**

**ఒకే వేదికపై కౌగిలింతలు లోన మాత్రం సెగలు**

**తమ్ముళ్ల నామినేషన్లతో పతాక స్థాయికి చేరిన విభేదాలు..**

**నల్లగొండ మహా ప్రతినిధి:**

నీలగిరి గడ్డపై కాషాయ జెండా పాతాలని భావిస్తున్న బీజేపీకి.. సొంత పార్టీ నేతల మధ్యే పోరు తలనొప్పిగా మారింది. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మొదటిసారిగా జనరల్ మహిళకు కేటాయించడం బిజెపి పార్టీలో ఇంతవరకు మేయర్ అభ్యర్థిని ప్రకటించకపోవడం ఒక ఎత్తు అయితే, ఇద్దరు ముఖ్య నేతల మధ్య ఆధిపత్య పోరు ఇప్పుడు పార్టీలో హాట్ టాపిక్. నిన్నటి వరకు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకున్న జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, బీసీ నేత బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్‌లు గురువారం ఒకే వేదికపై కనిపించినా వారి మధ్య సయోధ్య కుదిరిందా? లేదా అనే అయోమయంలో కార్యకర్తలు కొట్టుమిట్టాడుతున్నారు.

మిగతా 2లో



## కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం

### ప్రముఖ నేత సహా 15 మంది మృతి

**మృతుల్లో ప్రముఖ మానవ హక్కుల నేత డియోజెనెస్ క్వింటెరో**

**టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ఎయిర్ కంట్రోల్‌తో సంబంధాలు కట్**

**ప్రమాదంలో ఎవరూ బతకలేదని అధికారికంగా ప్రకటన**

02



## మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ స్టార్ క్యాంపైనర్లు

**జాబితాలో సీఎం, మంత్రులు, పీసీసీ చీఫ్**

**హైదరాబాద్, మహా :**

ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరుపున ప్రచారం చేసే స్టార్ క్యాంపెనర్ల లిస్టును కాంగ్రెస్ ప్రకటించింది. ఈ మేరకు గురువారం టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఇరవై మందితో కూడిన జాబితాను రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ కి అందజేశారు. ఈ స్టార్ క్యాంపెనర్ల జాబితాలో పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, జి.వివేకానంద, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్, సీడబ్లూసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీ చంద్ రెడ్డి, మాజీ ఎంపీ హన్మంతరావులు ఉన్నారు.

**మున్సిపల్ ఎన్నికలకు టీపీసీసీ స్క్రీనింగ్ కమిటీలు..**

మునిసిపల్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలను టీపీసీసీ ప్రకటించింది. ఈ మేరకు గురువారం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జాబితాను విడుదల చేశారు. ఈ స్క్రీనింగ్ కమిటీలను పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా నియమించారు. కమిటీలను పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి చైర్మన్ గా.. పార్లమెంట్ పరిధిలోని డీసీసీ అధ్యక్షులు కన్వీనర్లుగా, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు, కార్పొరేషన్ చైర్మన్‌లు, టీపీసీసీ ఆఫీస్ బేరర్స్, ఫ్రంటల్ హెడ్స్ సెల్స్ చైర్మన్‌లు ప్రత్యేక ఆహ్వానితులుగా కమిటీ నియామకాలను చేపట్టారు. ఇప్పటికే స్క్రీనింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఖరారు చేస్తున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, శుక్రవారం నామినేషన్లకు చివరి తేదీ కావడంతో మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక కొలిక్కి వచ్చిందని కాంగ్రెస్ నేతలు చెప్పారు.

## జంక్ ఫుడ్ ప్రకటనలపై నిషేధం

**.. ఆర్థిక సర్వే కీలక ప్రతిపాదనలు**

**ఢిల్లీ, మహా :** దేశం వ్యాప్తంగా విపరీతంగా పెరిగి పోతున్న ఊబకాయం, మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోనుంది. పార్లమెంటు వేదికగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఎకనామిక్ సర్వేలో అతిగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాల విషయంలో కఠిన ఆంక్షల ను ప్రతిపాదించింది. చిప్స్, నూడుల్స్, పిజ్జా, బర్గర్లు, కూల్‌డ్రింగ్స్ వంటి జంక్ ఫుడ్ ప్రకటనలను ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు టీవీలు, ఇతర మీడియాలో ప్రసారం కాకుండా నిషేధించాలని సర్వే సూచించింది.

## తదుపరి ప్రధాని ఎవరంటే..?

### మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో సంచలనం

**ఢిల్లీ, మహా :** ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ప్రధాని పదవికి ఎవరు తొలి ఎంపికగా ఉంటారు అనే ప్రశ్నకు కూడా 55 శాతం మంది నరేంద్ర మోదీ అని సమాధా నమిచ్చారు.. ఆ తర్వాత 27 శాతం మంది రాహుల్ గాంధీని ఎంపిక చేశారు. అయితే, ఆగస్టు 2025లో నిర్వహించిన మునుపటి సర్వేతో పోల్చితే, మోదీకి ఇపుడు మద్దతు మరింత పెరిగినట్లు ఈ ఫలితాలు సూచిస్తున్నాయి. నరేంద్ర మోదీ ప్రధానిగా పనితీరు పట్ల 57 శాతం మంది చాలా సంతృప్తిగా ఉన్నారని తెలిపారు. 16 శాతం మంది సగటు పనితీరు అని, 24 శాతం మంది అసంతృప్తిగా ఉన్నామని అభి ప్రాయపడ్డారు. ఇక, ఎన్డీఏ ప్రభుత్వ పనితీరుపై 52 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేయగా, 24 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు ఈరోజే ఎన్నికలు జరిగితే ఫలితాలు ఎలా ఉంటాయంటే..? ఎన్డీఏ - 352 సీట్లు, ఇండియా కూటమికి - 182 సీట్లు, ఇతరులు - 9 సీట్లు వస్తాయని.. ఓట్ల శాతం పరంగా చూస్తే.. ఎన్డీఏ - 47 శాతం, ఇండియా కూటిమికి - 39 శాతం, ఇతరులు - 14 శాతం ఓట్లు సాధించనున్నారు..

## ఈసారి ఏపీ రికార్డు బడ్జెట్రూ

**అమరావతి, మహా :** 202627కి ఏపీ రాష్ట్ర బడ్జెట్ సంచలనంగా ఉండబోతుందని తెలుస్తోంది. 202526లో బడ్జెట్ ₹3,22,359.33 కోట్లు కాగా ఈసారి రూ.3.5 లక్షల కోట్ల వరకు అది ఉంటుందని అంచనా. దీంతో పాటు అగ్రికల్చర్ బడ్జెట్ గతంలో రూ.48,341కోట్లు కాగా ఈసారి రూ.60వేల కోట్లకు పెరుగుతుందని అంచనా. అసెంబ్లీ బడ్జెట్ సమావేశా లు ఫిబ్రవరి 11 నుంచి నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## సునేత్ర పవార్‌కు డిప్యూటీ సీఎం పదవి..?

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎంగా ఎంపిక చేస్తే.. బారామతి నియో జకవర్గానికి జరిగే ఉప ఎన్నికల్లో ఆమె పోటీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అంతేగాక, ఎన్సీపీ అధ్యక్ష పగ్గాలను కూడా ఆమెకే అప్పగించాలని పార్టీ నాయకులు కోరుతున్నట్లు సమాచారం. దీనిపై ఆమెతో చర్చలు జరుపుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇక, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ ఎంపీ ప్రఫుల్ పటేల్‌ను ఎన్నుకోనున్నట్లు తెలుస్తోంది.



# వనదేవతలకు.. కోటి దండాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకు న్నారు.

వీరి తో పాటు తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డిజిపి విక్రమ్ సింగ్ మాన్ శ్రీ సమ్మక్క సారలమ్మ లకు ని లువెత్తు బంగారం సమర్పించి అమ్మవారిని దర్శనం చేసుకొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నా రు. వీరందరూ సమ్మక్క -సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, గిరిజన సంప్రదాయాలకు అనుగు ణంగా పూజారులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని వారు మొక్కులు చెల్లించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయుఆరోగ్యం, ఆనందం కలగాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సమృద్ధిగా, శాంతియుతంగా వర్ధిల్లాలని అమ్మవా ర్లను మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆ చల్లని తల్లుల దీవెనలు కూడా ప్రజలందరి పై ఉండాలని వేడుకున్నామని వారు తెలిపారు. ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా రోడ్లన్నీ కిటకిటలాడాయి. రహదారులన్నీ జాతరసందడితో నిండిపోయాయి. సమ్మక్కసారలమ్మలకు భక్తిపార వశ్యంతో భక్తులు తన్మయత్వం చెందారు.

**సమ్మక్క తల్లి ఆగమనం అద్భుత ఘట్టం**

వరంగల్ మహా; వరాల తల్లి భక్తుల కొంగుబంగా రం వనదేవత సమ్మక్క తల్లి చిలుకల గుట్ట నుంచి మేడారానికి కుంకుమ భరణి సమ్మక్క ప్రతి రూపాన్ని పూజారులు గద్దెలపైకి తీసుకుని వచ్చారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ ఏకే 47 తో మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపి సమ్మక్కకు అధికారికం గా స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, , జిల్లా కలెక్టర్ దివాకర్ స్వాగతం పలికారు. జనవరి 29 వ తేదీ రాత్రి 9 గంటల వరకు సమ్మక్క గద్దె పైకి చేరుకుంది. తల్లి రాకకోసం లక్షల మంది భక్తులు ఎదురు చూస్తున్నారు. తల్లుల రాక సందర్భంగా ఎదురుకోళ్లు ఇచ్చేందుకు భక్తులు సిద్ధంగా ఉన్నారు. ఉదయం కంకవనం తెచ్చి గద్దెపై పెట్టిన పూజారులు చిలుకల గుట్టకు వెళ్లి రహస్య ప్రాంతంలో కుంకుమ భరిణెరూపంలో ఉన్న సమ్మక్కను తీసుకొని బయల్దేరా రు. ఈ సమయంలో దేవత పూజారిని ఆవహిస్తుంది. సమ్మక్క వచ్చే సమయంలో భక్తులు తాకేందుకు యత్నిస్తారు. దీనిని నివారించడం తోపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా నాలుగు అంచెల భద్రతను పోలీసు యంత్రాంగం ఏర్పాటు చేశారు.



## భారత్‌లో స్థిరమైన వృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో 7.57 నుంచి 1.39 శాతానికి దిగివచ్చినట్లు వెల్లడించింది. ఆసక్తికరమైన విషయం ఏంటంటే, తెలుగు రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం జాతీయ సగటు 1.72 శాతం కంటే తక్కువ నమోదైనట్లు ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. 202526 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ, ఏపీలో ధాన్యం దిగుబడి తక్కువగా నమో దైనట్లు కేంద్రం పేర్కొంది. అకాల వర్షాలే ఇందుకు కారణమని చెప్పింది. కొత్త నగరాల విస్తరణలో అమ రావతి గురించి ఆర్థిక సర్వేలో కేంద్రం ప్రస్తావించింది. లోక్‌సభలో ఆర్థికసర్వే ప్రవేశపెట్టిన అనంతరం సభను ఫిబ్రవరి 1వ తేదీకి వాయిదా వేశారు.

**దేశంలో వేగంగా ఎదిగే నగరం హైదరాబాద్**

తెలంగాణలో సాగు విస్తీర్ణం భారీగా పెరిగిందన్న కేంద్ర ఆర్థికసర్వే, 201423 మధ్య 1.31 కోట్ల ఎకరాల నుంచి 2.21 కోట్లకు ఎగబాకినట్లు స్పష్టం చేసింది. మిషన్‌కాకతీయ, కాళేశ్వరం వల్ల సాగు విస్తీర్ణం పెరిగిందని పేర్కొంది. ఐటీ, ఫైనాన్స్ సేవల్లో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రా లదే 40 శాతం వాటాగా ఆర్థికసర్వే స్పష్టం చేసింది. ఏఐ స్టార్టప్‌లలో తెలంగాణ వాటా 7 శాతంగా ఉందని, ఈ సెగ్మెంట్ లో 30 శాతంతో కర్ణాటక అగ్ర స్థానంలో నిలిచిందని వెల్లడించింది. తయారీరంగం ఉద్యోగాల్లో తెలంగాణ 5 శాతం వాటా నమోదు చేసి నట్లు పేర్కొంది. అత్యధిక వేగంగా అభివృద్ధి చెందు తున్న నగరాల్లో 4వ స్థానంలో హైదరాబాద్ ఉన్నట్లు పేర్కొంది. 2035 నాటికి హైదరాబాద్ జీడీపి 201.4 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉంది, మున్సిపల్ బాండ్ల జారీలో హైదరాబాద్‌ది అగ్రస్థానమని వివరిం చింది. హైదరాబాద్, వరంగల్ మధ్య 'రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టం' ఏర్పాటుకు చేస్తే బావుంటుందని ఆర్థిక సర్వే సూచించింది.

**ప్రపంచ అనిశ్చితుల మధ్య భారత్ స్థిరమైన వృద్ధి**

అంతర్జాతీయంగా అనిశ్చితులు కొనసాగుతున్న ప్పటికీ 20262027కు భారత్‌లో స్థిరమైన వృద్ధి నమోదవుతుందని సర్వే అంచనా వేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరం లోనూ ఈ వృద్ధి నిలకడగా కొనసాగనుందని అని సర్వే పేర్కొంది. విస్తృత దేశీయ మార్కెట్, బలమైన స్థూల ఆర్థిక ఫ్రేమ్‌వ ర్క్ కారణంగా భారత్ ప్రధాన ఆర్థిక వ్యవస్థల కంటే మెరుగైన స్థితిలో ఉందని వెల్లడించింది.

భారత్ ఈయూ మధ్య కుదిరిన స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంపై గురించి ఆర్థిక సర్వే ప్రస్తావించింది. భారత్ గత కొన్ని సంవత్సరాల్లో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది. దీంతో ప్రపంచ అనిశ్చితుల మధ్య దేశ వాణిజ్య వ్యూహానికి బలమైన మద్దతు లభిస్తున్నట్లు పేర్కొంది. ఈ ఒప్పందాల వల్ల ఎగుమతి సంస్థలు ఉత్పత్తిని పెంచకునే అవకాశం లభిస్తోందని పేర్కొంది. అలాగే గ్లోబల్ వ్యాల్యూ చైన్లో మరింత సమగ్రంగా భాగస్వాములయ్యే అవకాశాలు పెరుగతున్నాయని సర్వే తెలిపింది. ఎగుమతి పోటీ సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో రాష్ట్రస్థాయిలో అమలు కీలకమవుతోందని సర్వే స్పష్టం చేసింది. ఎగుమతులపై దృష్టి పెట్టిన సంస్థలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, నియంత్రణలో స్పష్టత, పరి పాలనా సమన్వయం అందించడంలో రాష్ట్రాల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొంది.

**అమెరికాతో వాణిజ్య చర్చలు త్వరలో ముగింపు**

అమెరికాతో కొనసాగుతున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పం దంపై చర్చలు ఈ ఏడాదిలోనే ముగిసే అవకాశం ఉందని ఆర్థిక సర్వే వెల్లడించింది. ఈ పరిణామం నెలకొన్న అనిశ్చితిని తగ్గించడంలో దోహదపడవచ్చ ని అభిప్రాయపడింది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులు భారత్‌కు స్థూల ఆర్థిక ఒత్తిడిగా కాకుండా బాహ్య అనిశ్చితుల రూపంలోనే ప్రభావం చూపుతున్నాయని సర్వే పేర్కొంది. ప్రధాన వాణిజ్య భాగస్వామ్య దేశాల్లో మందగించిన వృద్ధి, టారిఫ్‌ల వల్ల వాణిజ్యంలో అం తరాయాలు, మూలధన ప్రవాహాల్లో అస్థిరత వంటి అంశాలు ఎప్పటికప్పుడు ఎగుమతులు, పెట్టుబడిదా రులపై ప్రభావం చూపవచ్చని తెలిపింది.

## నల్లగొండ బిజెపిలో వర్గపోరు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం బీజేపీ కార్యాలయంలో 13వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకడు, మాజీ కౌన్సిలర్ ఉట్కూరి వెంకట్ రెడ్డి పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా పిల్లి రామరాజు ఆధ్వర్యంలో వర్షిత్ రెడ్డి ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. వేదికపై నేతలు నవ్వుతూ, కౌగిలించుకుంటూ ఫోటోలకు పో జులిచ్చినా.. "కడుపులో కత్తులు పెట్టుకుని బయటకు మాత్రం నవ్వుతూ నటిస్తున్నారా?" అంటూ సీనియర్ నాయకులు, పాత కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు. గతంలో బి.ఆర్.ఎస్ పార్టీ లో బలమైన మంత్రిని, ఎమ్మె ల్యేను ఎదుర్కొని తన సత్తా చాటుకున్న పిల్లి రామరాజు యాదవ్‌కు జిల్లాలో ఆదరణ పెరుగుతుండటంతో ఆయనను అణగదొక్కేందుకు బీజేపీ, బి.ఆర్.ఎస్ పార్టీ లోని కొన్ని అగ్రవర్ణ శక్తులు ఏకమై పావులు కదుపుతు న్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎనిమిదో డివిజన్ లో పిల్లి సత్యవతి రామరాజు యాదవ్ గెలుపు నల్లేరుపై నడక అని"బడుగు బలహీన వర్గాల బిడ్డ ఎదుగుదలను ఎవరూ ఆపలేరు" అంటూ రామరాజు మద్దతుదారులు సోషల్ మీడియా వేదికగా వార్నింగ్‌లు ఇస్తుండటం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది.

**తమ్ముళ్ల మధ్య 'వార్డు' యుద్ధం!**

ఈ అంతర్గత పోరు ఇప్పుడు పదో డివిజన్ లో నామి నేషన్ల వరకు వెళ్లింది. ఈ డివిజన్ నుంచి వర్షిత్ రెడ్డి తమ్ముడు బరిలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుండ గా అసలు నాగంవర్షిత్ రెడ్డి సోదరుడు స్థానికంగా ఉండకపోయిన అతన్ని తెరపైకి తీసుకురావడం విడ్డురం, బుధవారం స్థానికుడైనా పిల్లి రామరాజు సోదరుడు కృష్ణంరాజు కూడా బీజేపీ తరపున నామి నేషన్ దాఖలు చేయడం కలకలం రేపింది. ఆధిపత్య పోరులో భాగంగా ఇద్దరు నేతలు తమ కుటుంబ సభ్యులను రంగంలోకి దించడం చూస్తుంటే.. ఈ యుద్ధం ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు.

**అధిష్ఠానం చురకలు!**

జిల్లా అధ్యక్ష పదవిలో ఉండి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడంపై రాష్ట్ర అధిష్ఠానం వర్షిత్ రెడ్డిపై సీరియస్ అయినట్లు సమాచారం. గలాటాలకు దిగడం పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తుందని ఆయనకు గట్టిగానే వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అధిష్ఠానం మొగ్గు పిల్లి రామరాజు వైపు ఉన్నట్లు విశ్వ సనీయ సమాచారం. పిల్లి రామరాజు ఎంట్రీతో పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఒకవైపు కార్యకర్తలు సం బరపడుతుంటే, ఈ మేయర్ ఎలక్షన్ గొడవ ఎక్కడ ముంచుతుందోనని ఆందోళన చెందుతున్నారు. మొత్తానికి నీలగిరి కమలం గూటిలో ఈ కార్పొరేషన్ ఎన్నికల ' సెగ' ఎటు దారితీస్తుందో చూడాలి.



## మేడిగడ్డ బ్యారేజ్‌కు కేంద్రం రెడ్ అలర్ట్

**ఢిల్లీ, మహా**

తెలంగాణలోని మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజ్ భద్ర తపై కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ వేదికగా తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూ, దీనిని అత్యంత ప్రమాదకరమైన 'కేటగిరి 1' డ్యామ్‌గా ప్ర కటించింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిర్వహించిన 2025 వర్షాకాలం అనంతర తనిఖీల్లో ఈ ప్రాజెక్టులో అత్యంత తీవ్రమైన లోపాలు ఉన్నట్లు తేలిందని, వీటిని తక్షణ మే సరిదిద్దకపోతే బ్యారేజ్ విఫలమయ్యే ప్రమాదం ఉందని కేంద్రం స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా గుర్తించిన మూడు అత్యంత సమస్యాత్మక ప్రాజెక్టులలో మేడిగడ్డ ఒకటని కేంద్రం తెలిపింది. మేడిగడ్డ విషయంలో తక్షణ రక్షణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యతను రాష్ట్రానికి సూచించింది. ప్రాజెక్టు భద్రతను నిర్ధారించడానికి, సంబంధిత విపత్తులను ని వారించడానికి తక్షణ చర్యలు అవసరమని కేంద్రం తన నివేదికలో పేర్కొంది.

## కేసీఆర్‌కు బిగ్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

వయసురీత్యా విచారణ కోసం పోలీస్‌స్టేషన్‌కు రావా ల్సిన అవసరం లేదని మీరు కోరిన చోటే విచారిస్తామ ని కేసీఆర్‌కు తెలిపారు. కేసీఆర్ ప్రస్తుతం ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌజ్‌లో ఉన్నారు. అయితే ఇవాళ ఉదయం సిట్ అధికారులు అక్కడికే వెళ్లి నోటీసులు ఇస్తారని తొలుత ప్రచారం జరిగింది. కానీ అక్కడికి వెళ్లకుండా బంజారాహిల్స్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి నోటీసులు అందజేశారు.

**ఇపుడు కాదు.. ఇంకో రోజు ఎర్రవల్లి రండి - కేసీఆర్ లేఖ**

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని సిట్ ఇచ్చిన నోటీసులకు భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. సిట్ నోటీసుల కు కేసీఆర్ రిప్లయ్ పంపారు. శుక్రవారం విచారణ రాలేనని పోలీసులకు తెలిపారు. తనను ఎర్రవల్లిలో విచారణ చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు చివరి తేదీ అయినందున విచారణకు రాలేనని వివరించారు. మాజీ సీఎం, ప్ర తిపక్ష నేతగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేసీఆర్ వెల్లడించారు. 160 సీఆర్‌పీసీ కింద విచార ణను ఒకే ప్రాంతంలో చేయాలన్న నిబంధనలు లేవని పేర్కొన్నారు. భవిష్యత్తులో నోటీసులన్నింటిని ఎర్రవల్లి కే పంపాలని ప్రత్యుత్తరంలో కేసీఆర్ కోరారు. కేసీఆర్ సమాధానంపై సిట్ స్పందించింది. తేదీ, విచారణ ప్రదేశంపై న్యాయ సలహా తీసుకుని మరో నోటీసు ఇవ్వనుంది. విచారణకు రాలేనని పేర్కొన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ అంగీకరించింది.

కేసీఆర్ ప్రస్తుతం ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌజ్‌లో ఉన్నారు. అయితే ఇవాళ ఉదయం సిట్ అధికారులు అక్కడికే వెళ్లి నోటీసులు ఇస్తారని తొలుత ప్రచారం జరిగింది. కానీ అక్కడికి వెళ్లకుండా బంజారాహిల్స్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లి నోటీసులు అందజేశారు.

**ఇపుడు కాదు.. ఇంకో రోజు ఎర్రవల్లి రండి - కేసీఆర్ లేఖ**

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని సిట్ ఇచ్చిన నోటీసులకు భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. సిట్ నోటీసుల కు కేసీఆర్ రిప్లయ్ పంపారు. శుక్రవారం విచారణ రాలేనని పోలీసులకు తెలిపారు. తనను ఎర్రవల్లిలో విచారణ చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు చివరి తేదీ అయినందున విచారణకు రాలేనని వివరించారు. మాజీ సీఎం, ప్ర తిపక్ష నేతగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేసీఆర్ వెల్లడించారు. 160 సీఆర్‌పీసీ కింద విచార ణను ఒకే ప్రాంతంలో చేయాలన్న నిబంధనలు లేవని పేర్కొన్నారు. భవిష్యత్తులో నోటీసులన్నింటిని ఎర్రవల్లి కే పంపాలని ప్రత్యుత్తరంలో కేసీఆర్ కోరారు. కేసీఆర్ సమాధానంపై సిట్ స్పందించింది. తేదీ, విచారణ ప్రదేశంపై న్యాయ సలహా తీసుకుని మరో నోటీసు ఇవ్వనుంది. విచారణకు రాలేనని పేర్కొన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ అంగీకరించింది.

# చరిత్ర సృష్టించిన వెండి

- **తొలిసారి రూ. 4 లక్షల మార్కు దాటిన ధర**
- **రికార్డు స్థాయికి చేరుకున్న పసిడి ధర**



**ముంబై,** మహా : భారతీయ కమోడిటీ మార్కెట్‌లో ము నుపెన్నడూ లేని విధంగా వెండి ధరలు ఆకాశాన్నంటా యి. గురువారం ట్రేడింగ్‌లో వెండి ధరలు ఒకేసారి 4 శాతం ఎగబాకి, చరిత్రలో తొలిసారిగా రూ. 4 లక్షల మార్కును దాటేశాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో కేజీ వెండి ధర గరిష్ఠంగా రూ. 4,00,780 వద్దకు చేరి మదుపర్లను ఆశ్చర్యానికి గురిచేసింది. అంతర్జాతీ యంగా అమెరికాఇరాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తత లు, డాలర్ విలువ తగ్గడం, సురక్షితమైన పెట్టుబడిగా భావించే విలువైన లోహాలకు పెరిగిన డిమాండ్ వెండి, బంగారం ధరలను రికార్డు స్థాయికి చేర్చాయి.

**ట్రంప్ హెచ్చరికలతో మారిన సమీకరణాలు**

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై సైనిక చర్య తీసుకుంటామని చేసిన హెచ్చరికలు గ్లోబల్ మార్కెట్లను కుదిపేశాయి. ఇరాన్ తన అణు కార్యక్రమంపై చర్చలకు రాకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని, "తదుపరి దాడి చాలా భయంకరంగా ఉంటుంది" అని ట్రంప్ సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. దీనికి ప్రతిగా అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యంగా దాడులు చేస్తామని ఇరాన్ కూడా గట్టిగా బదులివ్వడంతో యుద్ధ భయం ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లను ఆందోళనకు గురిచేస్తోంది. మరోవైపు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతూ తీసుకున్న నిర్ణయం కూడా పసిడి, వెండి ధరలకు బలాన్నిచ్చింది. "డిసెంబర్ నాటి ద్రవ్యోల్బ ణం ఇంకా సెంట్రల్ బ్యాంక్ లక్ష్యమైన 2 శాతం కంటే ఎక్కువే ఉండవచ్చు" అని ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ పేర్కొన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో డాలర్ బలహీనపడటంతో, అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధర ఔన్స్‌కు 120 డాలర్ల దరిదాపుల్లోకి చేరింది. ఈ ఏడాది వెండి ఏకంగా 60 శాతానికి పైగా లాభపడటం విశేషం.

**నిల్వల కొరత**

వెండి ధరలు ఈ స్థాయిలో పెరగడానికి కేవలం భౌగోళిక ఉద్రిక్తతలే కాకుండా, సరఫరాలో ఉన్న ఇబ్బందులు కూడా కారణమని విశ్లేషకు లు చెబుతున్నారు. మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గట్టుగా వెండి నిల్వలు లేకపోవడం, బంగారం కంటే వెండి చౌకగా లభిస్తుందనే భావనతో ఇన్వెస్టర్లు దీనిపై భారీగా బెట్టింగ్‌లు కట్టడం ధరలను రూ. 4 లక్షల మార్కు వైపు నడిపించాయి.

**పసిడి పరుగు**

ప్లాటినం జోరు వెండితో పాటు బంగారం కూడా తన రికార్డులను తానే తిరగరాస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 300 డాలర్ల మేర పెరిగి 5,588 డాలర్ల స్థాయిని దాటింది. 2025లో 64 శాతం లాభాన్ని ఇచ్చిన పసిడి, ఈ ఏడాది ఇప్పటికే 27 శాతం మేర పెరిగింది. ఇతర లోహాల్లో ప్లాటినం 1 శాతం వృద్ధితో 2,723 డాలర్ల వద్ద కొనసాగుతుండ గా, పల్లాడియం మాత్రం స్వల్పంగా 1.6 శాతం తగ్గి 2,041 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం

- **ప్రముఖ నేత సహా 15 మంది మృతి**
- **మృతుల్లో ప్రముఖ మానవ హక్కుల నేత డియోజెనెస్ క్వింటెరో**
- **టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ఎయిర్ కంట్రోల్‌తో సంబంధాలు కట్**
- **ప్రమాదంలో ఎవరూ బతకలేదని అధికారికంగా ప్రకటన**



**మహా :**

కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. దేశ ఈశాన్య ప్రాంతంలోని నార్టే డి సెంటాండర్ ప్రావిన్స్‌లో ప్రభుత్వ రంగ విమాన యాన సంస్థ సటెనాకు చెందిన ఒక చిన్న విమానం బుధవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న ఇద్దరు సిబ్బంది, 13 మంది ప్రయాణికులతో సహా మొత్తం 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ప్రముఖ రాజకీయ నాయకుడు, మానవ హక్కుల కార్యకర్త డియోజెనెస్ క్వింటెరో కూడా ఉండటంతో దేశవ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. హెచ్‌కే 4709 రిజిస్ట్రేషన్ నంబర్ గల ఈ విమానం, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:42 గంటలకు కుకుటా విమానాశ్రయం నుంచి ఒకాన్యాకు బయలుదేరింది. 40 నిమిషాల ఈ ప్రయాణం ప్రారంభమైన కొద్దిసేపటికే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో విమానానికి సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. అప్రమత్తమైన అధికారులు కురాసికా అనే మారుమూల గ్రామీణ ప్రాంతంలో విమానం కూలిపోయినట్లు గుర్తించారు. వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. విమానం ఉన్న ప్రదేశాన్ని గుర్తించిన తర్వాత అందులో ఎవరూ ప్రాణాలతో మిగిలిలేరని అధికా రులు ధ్రువీకరించినట్లు కొలంబియా రవాణా మం త్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ విషాద ఘటనపై కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఈ మరణాలు నన్ను తీవ్రంగా కలచివేశాయి. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం అధికారులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

**కరీంనగర్, మహా :** బీఆర్ఎస్ నేత, హుజురాబా ద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం కరీంనగర్ జిల్లాలోని వీణ వంకలో అదుపులోకి తీసుకుని సైదాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులపై దుర్భషలాడ డం, విధులకు ఆటంకం కలిగించడం, దౌర్జన్యం చేయడం వంటి అభియోగాలపై అతనిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. గురువారం కరీంనగర్ జిల్లా వీణ వంక లోకల్ సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్తుంటే పోలీస్‌లు తమను అడ్డుకున్నారని తన కుటుంబంతో కలిసి హుజరాబాద్‌లో రోడ్డుపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బైఠాయించారు. రోడ్డుపై బైఠాయించిన పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలను తీసుకెళ్లేం దుకు ప్రయత్నించగా పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి పోలీసులపై రెచ్చి పోయారు. పోలీసుల మీదకు దూసుకెళ్లి బెదిరించా రు. 'భవిష్యత్తులో రేపు మీ కంటే పెద్ద పొజిషన్‌లో ఉంటా. మీ కంటే ఎక్కువ పవర్ నాకు ఉంటుంది. నా ఇంట్లో పండగ లేకుండా చేస్తున్నారు. నాపైన ఎన్ని కేసులైనా పెట్టుకోండి. బీఆర్ఎస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఒక్కొక్కని సంగతి చూస్తా. వీణవంకలో సమ్మక్క పండగ చేసుకోకుండా అడ్డు కున్నారు' అని సీఐకి వార్నింగ్ ఇచ్చారు.

## ఎవరూ లేని వారికి అండగా నిలిచిన మానవత్వం

**పేద కుటుంబానికి వైయస్ రెడ్డి ట్రస్ట్ భరోసా**



**చర్లపల్లి, మహా :** గ్రేటర్ హైదరాబాద్ పోచారం డివిజన్ పరిధి ప్రతాప్ సింగారం గ్రామానికి చెందిన పేద కుటుంబ సభ్యులు బెల్లంపల్లి వెంకటేష్ రెడ్డి, బెల్లంపల్లి ప్రభాకర్ రెడ్డి కి ఎవరూ లేక జీవనాధారం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న వైయస్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి వెంటనే స్పందించారు. వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో వారికి రైస్ కుక్కర్,ఫ్యాన్, హ్యాండీక్యాప్డ్ స్టాండ్లను బీజేపీ యువమోర్చా నాయకులు శివాజీ,ముఖేష్ల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి వెంకటేష్ రెడ్డి కి కాలు బాలేకపోవడంతో అవసరమైన శస్త్రచికిత్స (సర్జరీ) చేయిస్తానని హామీ ఇవ్వడం ఎంతో సంతోషకరమని తెలిపారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే వైయస్ రెడ్డి ట్రస్ట్ లక్ష్యమని, అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ట్రస్ట్ ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. వైయస్ రెడ్డి ట్రస్ట్ అందిస్తున్న ఎనలేని సేవలు పేద ప్రజల్లో కొత్త ఆశను నింపుతున్నాయని గ్రామస్తులు కొనియాడారు.

# ఆటంకాలు లేకుండా నామినేషన్ ప్రక్రియ నిర్వహించాలి

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మహా :** మంచిర్యాల జిల్లా మున్సిపల్ ఎన్నికలలో ఆటంకాలు లేకుండా నామినేషన్ ప్రక్రియ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి ఆయన నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 30 వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని చెప్పారు. 30 జనవరి సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్న వారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆ తర్వాత వచ్చిన వారిని అనుమతించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు పూర్తి చేసిన అభ్యర్థులు హెల్ప్ డెస్క్ వద్ద పరిశీలించుకుని సరైన నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. 31 నాడు నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1 నాడు నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2 నాడు అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3 నాడు నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని స్పష్టం చేశారు. 11 ఫిబ్రవరి నాడు పోలింగ్, 12 నాడు రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13 నాడు ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని వెల్లడించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కేయూ ఓపెన్ పీజీ, డిగ్రీ కోసం మార్చి 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

**- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**



**బెల్లంపల్లి, మహా :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో గల కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్య పిజి మరియు డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సి పాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2025-26 లో పీజీ లేదా డిగ్రీ చేసేందుకు గాను మార్చి 25 వ తేదీ లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ పీజీలో ఎంఏలో అన్ని సబ్జెక్టులలో,ఎం. కామ్ చదివేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఓపెన్ డిగ్రీలో బిఏ,బీకాం, బీఎస్సీ అన్ని కోర్సు లలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. దూరవిద్య ద్వారా పీజీ లేదా డిగ్రీ చేయాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీజీ చేసేం దుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-770 ద్వారా, మరియు డిగ్రీ చదివేందుకు స్టడీ సెంటర్ కోడ్ నెంబర్-043 ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని ప్రింట్ అవుట్ కు సంబంధిత సర్టిఫికెట్లు జత చేసి 2 సెట్లు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గల కాకతీ య విశ్వవిద్యాలయం దూరవిద్య స్టడీ సెంటర్లో అడ్మిషన్ అప్లికేషన్ ఫామ్స్ నింపి అందజేయాలని ప్రిన్సిపాల్ డాక్ట ర్ కాంపల్లి శంకర్ సూచించారు.

## కార్మికులకు అందుబాటులో ఫిజియో తెరఫీ సెంటర్

**● మందమర్రిలో డిస్పెన్సరీలో ప్రారంభించిన జీఎం ఎన్ రాధాకృష్ణ**

**మందమర్రి, మహా :** సింగరేణి కార్మికులకు అందుబాటులోకి ఫిజియో తెరఫీ సెంటర్ తీసుకువచ్చినట్లు మందమర్రి జయం ఎన్ రాధాకృష్ణ వెల్లడించారు. గురువారం స్థానిక డిస్పెన్సరీ లో ఫిజియోథెరపీ సెంటర్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జిఎం మాట్లాడుతూ సింగరేణి యజమాన్యం కార్మికుల వైద్యసేవల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని వెల్లడించారు. ఈ సెంటర్ ద్వారా ఏరియాలోని కార్మికులు,రిటైర్డ్ కార్మికులకు ప్రయోజనం కలుగుతుం దని చెప్పారు. ప్రతీ రోగానికి మందులు వాడటం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని వివరించారు. కీళ్ల సమస్యల్లో సింహభాగం ఎక్సర్ సైజ్, ఫిజియో థెరపీ ల ద్వారా నివారించవచ్చని తెలిపారు. గతంలో మనుషులు చాలా కష్టపడేవాళ్లని చెప్పారు. కానీ ప్రస్తుత నవీన సమాజంలో కష్టం తగ్గిన ఫలితంగా చాలా జబ్బులు మనుషులను పీడిస్తున్నాయని స్పష్టం చేశారు. జీవితంలో మార్నింగ్ వాక్,ఎక్సర్సైజ్ ను అలవాటు చేసుకోవాలన్నారు. ఫిజియో సెంటర్ ను అవసరం మేరకు పరికరాలను పెంచి ఆధునీకరిస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ) మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులు సింగరేణి కల్పిస్తున్న వైద్యసేవలను



ఉపయోగించుకోవాలన్నారు. అలాగే కే.కే-1 డిస్పెన్సరీలో హెచ్ 1బిఏ సి ,మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ నిర్ధారిత రక్త పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ వైసీఎంఓ, డాక్టర్ మధుకుమార్, ఎస్ వో టు జీ ఎం జీ.ఎల్ ప్రసాద్, డీజిఎం పర్సనల్ అశోక్, సివిల్ ఎస్సీ శ్రీధర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కే నాగేశ్వర్ రావు, స్ట్రక్చర్ కమిటీ సభ్యులు రమణ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మందమర్రిలో ఫిజియో థెరపీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ ను రిటైర్డ్ కార్మికులు వాసాల శంకర్, దాసరి రామన్న, కంబాల రాజనర్సు తదితరులు ఘనంగా సన్మానించారు.

## ప్రచార సామగ్రి ప్రింటింగ్ లో నిబంధనలు పాటించాలి

**- కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, మహా :** ఎన్నికల ప్రక్రియలో భాగంగా ముద్రణ పనులు చేపట్టేటప్పుడు ప్రింటింగ్ ప్రెస్ యజమానులు నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో ఎన్నికల పరిశీలకులు డి.హనుమంత్ నాయక్, అదనపు కలెక్టర్లతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కరపత్రంపై వివరాలు ఉండాలన్నారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి ముద్రించే ప్రతి పోస్టర్, కరపత్రం లేదా బ్యానర్పై ముద్రణదారుడు, ప్రచురణకర్త పేర్లు, చిరునామాలు స్పష్టంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఒకవేళ ఈ వివరాలు లేకుండా ముద్రిస్తే వాటిని చట్టవిరుద్ధంగా పరిగణించి, సంబంధిత ప్రెస్ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చును పర్యవేక్షించేందుకు వీలుగా ముద్రణ వివరాలను అధికారులకు అందజేయాలన్నారు. ఎన్ని కాపీలు ముద్రించారు, దానికి అయిన ఖర్చు ఎంత అనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదించాలని సూచించారు. ప్రచురణకర్త నుంచి ముందస్తుగా నిర్ణీత నమూనాలో డిక్లరేషన్ తీసుకున్న తర్వాతే ఆర్డర్లు స్వీకరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామలాదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలు ఆకాశమే హద్దుగా ఎదగాలి

**- కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ మహా :** ఆడపిల్లలు ఆత్మవిశ్వాసంతో ఆకాశమే హద్దుగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించిన అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి సమాజంలో బాలికలు బాలురతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని కొనియాడారు. చదువుతో పాటు ఆటలు, సాంస్కృతిక రంగాల్లోనూ బాలికలు అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, తమకు ఇష్టమైన రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని కేజీబీవీలు, వసతి గృహాల్లో విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పిస్తూ వారి మేధోవికాసానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, బాలికలకు చిన్నతనం నుంచే సరైన ప్రోత్సాహం అందిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థినుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం...వివిధ పనుల నిమిత్తం చంటి పిల్లలతో కలెక్టరేట్కు వచ్చే మహిళా సందర్శకుల సౌకర్యార్థం ప్రజావాణి హాలు సమీపంలో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ రూమ్ ను కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. కార్యాలయాలకు వచ్చే తల్లులకు ఇబ్బంది కలగకుండా ఈ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులు వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ వాహిద్, డీఈఓ భోజన్న, డీఆర్డీఓ విజయలక్ష్మి, సీడీపీఓలు, ఉపాధ్యాయులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ జోన్ పరిధిలో ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో క్రీడా స్ఫూర్తి తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ రంగారెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ 2025-26 క్రీడా పోటీలను మండల విద్యాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారితో కలిసి గురువారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ చీఫ్



మినిస్టర్ కప్ ను క్రీడాకారులు వినియోగించుకుని గ్రామీణ స్థాయి నుండి దేశస్థాయి విజేతలుగా నిలవాలన్నారు. యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## 4 లేబర్ కోడ్ లు రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదు

**రాజేంద్రనగర్ మహా ;** నాలుగు లేబర్ కోడ్ లు రద్దయ్య వరకు కార్మిక వర్గాలు తెగించి పోరాటం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెకు సిపిఐ మద్దతు ఇస్తున్నట్లు జాతీయ సమితి సభ్యులు జంగయ్య తెలిపారు. శంషాబాద్ జోన్ పరిధిలోని కార్యాలయంలో ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మె కరపత్రాల ను ఆయన కార్మిక నాయకులతో కలిసి గురువారం విడుదల చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడే సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల గా తెచ్చి వాటిని నిర్వీర్యం



చేస్తుందన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలను విద్యుత్తు చట్టాలను తక్షణమే ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని జి రాంజీ పేరుతో మార్చి ఆ పథకాన్ని నీరు కార్చాలని చూడడం బాధాకరమన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు కోవడం లేదు, పనిగంటలు సక్రమంగా అమలు చేయకుండా కార్మికులను, ఉద్యోగులను వేధిస్తున్న పరిశ్రమ యాజ మాన్యాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1న తుక్కుగూడ లో జరిగే కార్మిక సదస్సును విజయవంతం చేయాలని ఆయన కార్మిక వర్గాన్ని కోరారు. కార్మికుల నాయకులతో కలిసి గోడపత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే రామస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాతరాజు నరసింహ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె చందు యాదవ్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సక్రు నాయక్, మున్సిపల్ సంఘం నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



## పారదర్శకంగా ఎన్నికలు

**- కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ మహా :** మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై గురువారం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల గూర్చి అవసరమైన సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తూ ఉంటామని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణపై వారికి ఏమైనా సందేహాలు ఉన్నాయేమో అని అడిగారు. ఎటువంటి సందేహాలు ఉన్న తమను సంప్రదించవచ్చునని వివరించారు. ఎన్నికల ప్రక్రియను మొత్తం సజావుగా పూర్తి చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రావణ్ రెడ్డి, మజార్, ఇంతియాజ్, సిరికొండ రమేష్, గంద్రత్ రమేష్, హైదర్, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**బెల్లంపల్లి, మహా :** బెల్లంపల్లి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే దుర్గంచిన్నయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఏ ఊరు మాది వాడు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ తీర్థాన్ని బుధవారం నాడు పుచ్చు కున్నారు. బెల్లంపల్లి మున్సిపల్ ఎన్ని కల పార్టీ ఇంచార్జిలు నగేష్ , రవీందర్ రెడ్డి లసమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన 28, 33వ వార్డుల మాజీ కౌన్సిలర్లు కేంశెట్టి సరిత-శ్రీనివాస్, పోలు ఉమాదేవి-శ్రీనివాస్ వారి అనుచరులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో పార్టీ పట్టణఅధ్యక్షుడు సత్యనారా యణ,మున్సిపల్ ఎన్నికల సమన్వ య కమిటీచైర్మన్ సుందర్ రావు,బెల్లం పల్లి మాజీ ఎంపీపీ సుభాష్ రావు తది తర నాయకులు పాల్గొన్నారు.

## రెండో రోజు భారీగా నామినేషన్లు

**టీటీడీసీ వద్ద అభ్యర్థులు మద్దతుదారుల సందడి**
**పటిష్ట పోలీస్ బందోబస్తు**

**ఆదిలాబాద్, మహా :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం రెండో రోజుకు చేరుకుంది. తొలి రోజు కేవలం 8 నామినేషన్లు మాత్రమే దాఖలు కాగా రెండో రోజు ఊపందుకున్నాయి. గురువారం పట్టణంలోని టీటీడీసీ కేంద్రం వద్ద అభ్యర్థుల కోలాహలం కనిపించింది. అభ్యర్థులు తమ మద్దతుదారులతో భారీగా సంఖ్యలో తరలివచ్చి నామినేషన్ పత్రాలను సమర్పించారు. అధికారులు అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరిస్తూ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. రెండో రోజు మొత్తం 134 మంది అభ్యర్థుల ద్వారా 149 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుండి 65,బీఆర్ ఎస్ నుండి 35 బీజేపీ నుండి 26 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇతర రాజకీయ పార్టీల నుండి 13, ఇండిపెండెట్లు 8 మంది తమ నామినేషన్లు సమర్పించారు. నిన్నటి 8 నామినేషన్లు బీఆర్ఎస్ 4, కాంగ్రెస్ 3, బీజేపీ 1 తో కలిసి రెండు రోజుల్లో మొత్తం సంఖ్య 157. శుక్రవారం నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో రేపు ఇంకా ఎక్కువ మొత్తంలో దాఖలయ్యే అవకాశముంది. నామినేషన్ల కేంద్రం వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. కేంద్రానికి 100 మీటర్ల దూరంలో బారికేడ్లు, మీడియా పాయింట్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారు. లోపలికి వచ్చే వారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిస్తున్నారు. మొబైల్ ఫోన్లను లోనికి అనుమతించడం లేదు. నిబంధనల ప్రకారం నామినేషన్ల ఘట్టం సాఫీగా సాగేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్



**షాద్ నగర్, మహా :** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగించాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలను పురస్కరిం చుకొని ఇక్కడి హెల్ప్ డెస్క్, నామినేషన్ సెంటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తున్న తీరును మున్సిపల్ కమిషనర్, ఎన్నికల అథారిటీ అధికారి సునీత రెడ్డిను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఈసీ నిబంధనలోనూ అనుసరిస్తూ ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ మొదలుకొని స్క్రూట్ ని, ఉపసంహరణ వరకు అధికారులు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏసీపీ లక్ష్మీనారాయణ, ఎన్నికల సిబ్బంది తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## మొరం లారీలు సీజ్



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో అక్రమంగా మొరం తరలిస్తున్న వాహనాలను పోలీసులు సీజ్ చేసారు. బుధవారం రాత్రి సమయంలో బోథ్ మండల కేంద్రంలోని దేరాగ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా మొరాన్ని టిప్పర్లలో తరలిస్తున్న సమాచారం మేరకు బోథ్ ఎస్సై పురుషోత్తం తన సిబ్బంది కానిస్టేబుల్స్ సాయి కృష్ణ, శ్రీకాంత్, సుధాకర్ లతో కలిసి పట్టుకున్నారు. మొరం లోడ్ తో 5 టిప్పర్ల ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసారు. అనుమతులు లేకుండా మొరం, ఇసుక లాంటి వస్తువులు తరలించినట్లయితే చట్టపరమైన చర్య తీసుకుంటామని ఎస్సై తెలిపారు,

# రోడ్డు భద్రతపై అవగాహన అవసరం

- పాఠశాల విద్యార్థులతో కలిసి హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగం,వేగ నియంత్రణ పై పోస్టర్లు,స్టిక్కర్స్ ఆవిష్కరించిన ఎస్పి నరసింహ



**సూర్యాపేట జిల్లా మహా** రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, నియమ నిబంధనలు పాటించడం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని చుట్టుప్రక్కల వారిని చైతన్యవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా సూర్యాపేట పట్టణానికి చెందిన ఎమ్మెస్సార్ పాఠశాల యజమాన్యం విద్యార్థులు చేపట్టిన రోడ్డు భద్రతా కార్యక్రమం ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం చాలా మంచి ఉద్దేశమని వారిని అభినందించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి అంటూ రూపొందించిన పోస్టర్లను సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. హెల్మెట్ ధరించడం సీటు బెల్టు పెట్టుకోవడం అతివేగాన్ని నివారించడం వంటి పోస్టర్లను విద్యార్థులతో కలిసి ఎస్పీ ఆవిష్కరించారు.విద్యార్థులు నిరంతరం శ్రమించాలని, కష్టపడి చదువుకోవాలని ఉన్నత ఆశయాలతో ముందుకు వెళ్లాలని కోరారు, నిత్యం శ్రమించే వారు జాతి శ్రేయస్సు కోసం జాతి రక్షణ కోసం పాటుపడతారని తెలిపారు. రోడ్డు భద్రత పట్ల తల్లిదండ్రులను చుట్టుపక్కల వారిని చైతన్యవంతం చేయాలని ప్రతి ఒక్క విద్యార్థి అంబాసిడర్ గా ఉండాలని కోరారు.విద్యార్థులు రోడ్డు భద్రతను ఇంటి నుండే ప్రారంభించాలని ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేసే సమయంలో తల్లిదండ్రులు హెల్మెట్ పెట్టుకునేలా తెలియజేయాలని అన్నారు. సీట్ బెల్ట్ పెట్టుకోవడం గురించి వివరించాలని తెలిపారు. తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవ్యాలు తల్లిదండ్రులను గౌరవిస్తూ పిల్లలు వారి ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. మంచి చెడులపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఎవరైనా వేధింపులకు గురి చేసినట్లయితే అలాంటి వారి గురించి తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని వేధింపులను ఉపేక్షించకూడదు పోలీసు వారికి ఫిర్యాదు చేసి సమస్యను ఆదిలోనే అణచివేయాలని కోరారు. పోక్సో చట్టం గురించి తెలియజేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు ప్రమాద రహిత జిల్లాగా సూర్యాపేటలో చూపించడం అందరి బాధ్యత అని కోరారు.ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆదిత్య, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎమ్మెస్సార్ పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది, పాటశాల విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం పాఠశాల విద్యార్థులు సూర్యాపేట పట్టణ ముఖ్య కూడలలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించాలంటూ వాహనాలకు స్టిక్కర్లను అంటి పెడుతూ అవగాహన కల్పించారు.

# హైకోర్టు,సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాలలో రిజర్వేషన్లు అమలు చేయాలి

- కొంపెల్లి లింగయ్య,పబ్లిక్ ప్రాసిక్యూటర్.
- నాతి సవేందర్ కుమార్,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్



**సూర్యాపేట జిల్లా మహా :** బ్లాక్ కోట్స్ ఫర్ బ్లూ రేవల్యూషన్ అను నినాదంతో గత 25 సంవత్సరాలుగా భారతదేశ వ్యాప్తంగా మహాత్మ జ్యోతి బాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ సంస్కర్తల ఆశయాల సాధన కోసం రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో అంకితభావంతో పనిచేయుచు న్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సేవలు హర్షనీయమని అభినందనీయమని సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూ టర్ కొంపెల్లి లింగయ్య అదనపు జిల్లా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవేంద్ర కుమార్ అన్నారు.ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ 2026 క్యాలెండర్ను ఈరోజు సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ హాల్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి లింగయ్య యాదవ్, నాతి సవేందర్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచీకరణ ప్రైవేటీకరణ వేగంగా విస్తరించి అనేక వృత్తులను కోల్పోయి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక నేటి సందర్భంలో గ్రామీణ స్థాయి నుంచి బడుగు బలహీన వర్గాల నుండి గత 10 సంవత్సరాలుగా అనేకమంది యువతి యువకులు న్యాయవాద వృత్తిని ఎంచుకొని ఎంతో కష్టపడి అనేక ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ తమ న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నా రు. బడుగు బలహీన వర్గాల నుండి వచ్చిన న్యాయవాదులకు ఎలాంటి బ్యాగ్రౌండ్ లేదని న్యాయస్థా నా లలో సరియైన న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయస్థానాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మరియు మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయకపోవడం వలన ఆయా వర్గాల వారు చాలా వెనుకబడి ఉన్నారని అందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనార్టీ మహిళ కోసం రిజర్వేషన్ కల్పించాలన్నారు . క్యాలెండర్ల ఆవిష్కరణ అనంతరం యువ న్యాయ వాది కట్ట సుధాకర్ గౌడ్ ని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ సూర్యపేట జిల్లా అధ్యక్షులుగా నామినేట్ చేశారుఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తల్లమల్ల హసేన్, సూర్యాపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్, నూకల సుదర్శన్ రెడ్డి,గుడిపూరివెంకటేశ్వరరావు కాకి రామిరెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గుంటూరు మధు, పూర్వ ప్రభుత్వ సహాయ న్యాయవాది దప్పుకు మల్లయ్య,లీగల్ ఎయిడ్ డిప్యూటీ కౌన్సిల్ బోల్లెద్దు వెంకటర త్నం, పొదిల ప్రదీప్, ఎరగాని వెంకటేశ్వర్లు నరసింహారావు,తొగటిమురళి బత్తిని వెంకటేశ్వర్లు బట్టిపల్లి ప్రవీణ్ కుమార్, అనుములపూరి సైదులు,ఎల్ భద్రయ్య, వీరేష్ నాయక్,ఎడ్ల విజయకుమార్, మందుల శ్రీను,ఏడిండ్ల అశోక్, గొబ్బిళ్ళ నవీన్ కుమార్ పాల్గొన్నారు

# మోతే మండలం సిరికొండ లో 82 డయేరియా కేసులు నమోదు

- చికిత్స అనంతరం కోలుకున్న 66 మంది ప్రజలు
- ఇంటి వద్దనే ఫ్లూయిడ్స్ అందించి చికిత్స చేస్తున్న వైద్య సిబ్బంది
- వివరాలను వెల్లడించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. పెండెం వెంకట రమణ

**సూర్యాపేట జిల్లా మహా** సూర్యాపేట జిల్లా మోతే మండలం సిరికొండ గ్రామములో జనవరి 23న ఒక డయేరియా కేసు నమోదైనది. వారికి తక్షణమే చికిత్సను అందించటం జరిగినది. జనవరి 24న న తొమ్మిది డయేరియా కేసులను గుర్తించిన వెంటనే 108 వాహనము ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మోతే కు పంపించి చికిత్స అందించటం జరిగినదని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. పెండెం వెంకట రమణ ప్రకటన విడుదల చేశారు తక్షణమే వైద్య సిబ్బంది గృహ సందర్శనముల ద్వారా సర్వే నిర్వహించి, 11 మంది గ్రామస్తులు పని నిమిత్తమై మిరప తోటకు వెళ్ళి అక్కడ కలుషితమైన నీటిని త్రాగుట ద్వారా డయేరియా సంభవించినట్లుగా ప్రాథమిక నిర్ధారణ చేయబడినదన్నారు జనవరి 25 గ్రామ పంచాయతీ కార్యాలయములో ఆరోగ్య క్యాంపును నిర్వహించటం జరిగినది. క్యాంపు ద్వారా గ్రామములోని డయేరియా కేసులకు ఎప్పటికప్పుడు చికిత్స అందజేయటం జరుగుతున్నది. గ్రామస్తులకు ఆరోగ్య విద్యాబోధన (కాచి చల్లర్చిన నీటినే వడబోసి త్రాగవలెను. భోజనానికి ముందు, మల విసర్జన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవలెను, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవలెను) చేయటం జరుగుతున్నది. జనవరి 28,29 తేదీ లలో నీటి కలుషితమయ్యే ప్రాంతాలను గుర్తించి పరీక్షల కొరకై నీటి నమూనాలను సేకరించి నల్లగొండ నీటి నమూనా పరీక్షాకేంద్రమునకు పంపించటం జరిగినది. మలము యొక్క నమూనాలను జి జి హెచ్, సూర్యాపేట కు పరీక్షల కొరకు పంపించటం జరిగినది. గురువారం వరకు గ్రామములో మొత్తం డయేరియా కేసులు 82 నమోదుకాగా 66 మంది చికిత్స అనంతరం కోలుకోవటం జరిగినది. మిగతా వారికి ఇంటి వద్దనే ఫ్లూయిడ్స్ అందించి చికిత్స చేయబడుతున్నది. అత్యవసర చికిత్స కొరకై గ్రామ పంచాయితీ కార్యాలయములో 2 బెడ్ లను అందుబాటులో వుంచటం జరిగినది. డయేరియా కేసులు పూర్తిగా తగ్గేవరకూ ప్రత్యేక ఆరోగ్య శిబిరమును కొనసాగించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో వైద్యాధికారి డా భవానీ, సతీష్,ఎపిడెమియాలజిస్ట్ ,శ్రీనివాస్ రాజు, సిహెచ్ఓ మరియు స్థానిక వైద్య సిబ్బంది పాల్గొనటం జరిగినదని డి ఎం అండ్ హెచ్ ఓ ప్రకటన విడుదల చేశారు

### 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా

# నామినేషన్ దాఖలు చేసిన వల్లపు దాసు కృష్ణ గౌడ్



**హుజూర్ నగర్ మహా** హుజూర్ నగర్ మున్సిపాలిటీలోని 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గురువారం వల్లపు దాసు కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ సైదా తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని, 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తన కుటుంబం ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి 19 వార్డు ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు.





# రేవంత్ సర్కార్‌పై 'కోమటి రెడ్డి బ్రదర్స్' ధ్వజం!

- శాఖలపై మంత్రి వెంకటరెడ్డి అసంతృప్తి..
- అభివృద్ధి నిధులపై రాజగోపాల్‌రెడ్డి ఆగ్రహం..
- ముదిరిన 'హస్తం' అంతర్గత పోరు నల్గొండ రాజకీయాల్లో కాక..

**నల్గొండ మహా:** రాష్ట్ర పాలకపక్షమైన కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు ఒక్కసారిగా రచ్చకెక్కాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి సోదరులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని విమర్శనాస్త్రాలు సంధించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో పెను సంచలనంగా మారింది. నిన్నటి వరకు మౌనంగా ఉన్న ఈ సోదరులు ఇప్పుడు ఏకంగా ముఖ్యమంత్రి నేతృత్వంలోని శాఖల పనితీరును ప్రశ్నిస్తూ 'వార్ మోడ్'లోకి వెళ్లడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది.

### విద్యాశాఖపై మంత్రి వ్యాఖ్యల కలకలం..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద ఉన్న విద్యాశాఖపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీలోనే ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇటీవల ఓ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. "నేనే గనుక విద్యాశాఖ మంత్రిని అయితే.. కార్పొరేట్ పాఠశాలలన్నీ మూతపడేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేవాడిని" అని వ్యాఖ్యానించారు. పరోక్షంగా సీఎం పర్యవేక్షణలో ఉన్న శాఖ పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తనకు అప్పగించిన శాఖల కంటే విద్యాశాఖపైనే తనకు పట్టుందని చెప్పడం ద్వారా ముఖ్యమంత్రికి ఆయన నేరుగా సవాల్ విసిరినట్లయిందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### నిధుల నిలిపివేతపై రాజగోపాల్‌రెడి ఆగ్రహం

మరోవైపు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తనదైన శైలిలో దూకుడు పెంచారు. తన నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి అడ్డుపడుతున్నారని ఆయన బాహాటంగానే ఆరోపిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గానికి రావాల్సిన నిధులను, బిల్లులను సీఎం కావాలనే తొక్కిపెడుతున్నారని ఆయన మండిపడుతున్నారు."నా నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోను. ఏదో ఒక రోజు కాంగ్రెస్ ప్రభుత్వంపై బాంబు వేస్తా" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వ మనుగడపైనే చర్చకు దారితీశాయి.కోమటిరెడ్డి సోదరుల ఈ హఠాత్ పరిణామాల వెనుక లోతైన వ్యూహం ఉన్నట్లు కనిపిస్తోంది.ఆధిపత్య పోరులో భాగంగా జిల్లా రాజకీయాల్లో తమ పట్టు సడలకుండా చూసుకోవడం.నిధుల సాధన కోసం, అలాగే రాష్ట్ర స్థాయిలో తమకు దక్కాల్సిన ప్రాధాన్యత కోసం అధిష్ఠానంపై ఒత్తిడి పెంచడం.ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేయడం ద్వారా తమ రాజకీయ ఉనికిని చాటుకోవడమే కాకుండా, రాబోయే రోజుల్లో తమ దారి తాము చూసుకుంటామనే హెచ్చరికలు పంపడం.మొత్తానికి, నల్గొండ 'కోమటిరెడ్డి' సోదరులు రేవంత్ రెడ్డిని నేరుగా గురిపెట్టడం కాంగ్రెస్ వర్గాల్లో కలకలం రేపుతోంది. ఇది కేవలం నిధుల పోరాటమా లేక ముఖ్యమంత్రిపై తిరుగుబాటుకు నాందియా అన్నది వేచి చూడాలి.

# బీజేపీలో కుదరని సయోధ్య

- పిల్లి రామరాజు యాదవ్ వర్సెస్ నాగం వర్షిత్ రెడ్డి..
- కమలం పార్టీలో ముదురుతున్న వర్గ పోరు..
- ఒకే వేదికపై కౌగిలింతలు లోన మాత్రం సెగలు..
- బీసీ నేతను అణగదొక్కే కుట్రలు సాగుతున్నాయా..
- తమ్ముళ్ల నామినేషన్లతో పతాక స్థాయికి చేరిన విభేదాలు..



**నల్లగొండ మహా ప్రతినిధి:** నీలగిరి గడ్డపై కాషాయ జెండా పాతాలని భావిస్తున్న బీజేపీకి.. సొంత పార్టీ నేతల మధ్యే పోరు తలనొప్పిగా మారింది. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మొదటిసారిగా జనరల్ మహిళకు కేటాయించడం బిజెపి పార్టీలో ఇంత వరకు మేయర్ అభ్యర్థిని ప్రకటించకపోవడం ఒక ఎత్తు అయితే, ఇద్దరు ముఖ్య నేతల మధ్య ఆధిపత్య పోరు ఇప్పుడు పార్టీలో హాట్ టాపిక్. నిన్నటి వరకు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకున్న జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, బీసీ నేత బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్‌లు గురువారం ఒకే వేదికపై కనిపించినా వారి మధ్య సయోధ్య కుదిరిందా? లేదా అనే అయోమయంలో కార్యకర్తలు కొట్టుమిట్టాడుతున్నారు.

### డ్రామా అదిరింది.. కానీ!

గురువారం బీజేపీ కార్యాలయంలో 13వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకడు, మాజీ కౌన్సిలర్ ఉట్కూరి వెంకట్ రెడ్డి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పిల్లి రామరాజు ఆధ్వర్యంలో వర్షిత్ రెడ్డి ఆయనకు కండువా కప్పి ఆహ్వానించారు. వేదికపై నేతలు నవ్వుతూ, కౌగిలించుకుంటూ ఫోటోలకు పోజులిచ్చినా.. "కడుపులో కత్తులు పెట్టుకుని బయటకు మాత్రం నవ్వుతూ నటిస్తున్నారా?" అంటూ సీనియర్ నాయకులు, పాత కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు.గతంలో బి.ఆర్.ఎస్ పార్టీ లో బలమైన మంత్రిని, ఎమ్మెల్యేను ఎదుర్కొని తన సత్తా చాటుకున్న పిల్లి రామరాజు యాదవ్‌కు జిల్లాలో ఆదరణ పెరుగుతుండటంతో ఆయనను అణగదొక్కేందుకు బీజేపీ, బి.ఆర్.ఎస్ పార్టీలోని కొన్ని అగ్రవర్ణ శక్తులు ఏకమై పావులు కదుపుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎనిమిదో డివిజన్ లో పిల్లి సత్యవతి రామరాజు యాదవ్ గెలుపు నల్లేరుపై నడక అని"బడుగు బలహీన వర్గాల బిడ్డ ఎదుగుదలను ఎవరూ ఆపలేరు" అంటూ రామరాజు మద్దతుదారులు సోషల్ మీడియా వేదికగా వార్నింగ్‌లు ఇస్తుండటం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది.


### తమ్ముళ్ల మధ్య 'వారు' యుద్ధం!

ఈ అంతర్గత పోరు ఇప్పుడు పదో డివిజన్ లో నామినేషన్ల వరకు వెళ్లింది. ఈ డివిజన్ నుంచి వర్షిత్ రెడ్డి తమ్ముడు బరిలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుండగా అసలు నాగంవర్షిత్ రెడ్డి సోదరుడు స్థానికంగా ఉండకపోయిన అతన్ని తెరపైకి తీసుకురావడం విడ్డూరం, బుధవారం స్థానికుడైనా పిల్లి రామరాజు సోదరుడు కృష్ణంరాజు కూడా బీజేపీ తరఫున నామినేషన్ దాఖలు చేయడం కలకలం రేపింది. ఆధిపత్య పోరులో భాగంగా ఇద్దరు నేతలు తమ కుటుంబ సభ్యులను రంగంలోకి దించడం చూస్తుంటే.. ఈ యుద్ధం ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు.



### అధిష్ఠానం చురకలు!

జిల్లా అధ్యక్ష పదవిలో ఉండి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడంపై రాష్ట్ర అధిష్టానం వర్షిత్ రెడ్డిపై సీరియస్ అయినట్లు సమాచారం. గలాటాలకు దిగడం పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తుందని ఆయనకు గట్టిగానే వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అధిష్టానం మొగ్గు పిల్లి రామరాజు వైపు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. పిల్లి రామరాజు ఎంట్రీతో పార్టీకి పూర్వవైభవం వస్తుందని ఒకవైపు కార్యకర్తలు సంబరపడుతుంటే, ఈ మేయర్ ఎలక్షన్ గొడవ ఎక్కడ ముంచుతుందోనని ఆందోళన చెందుతున్నారు. మొత్తానికి నీలగిరి కమలం గూటిలో ఈ కార్పొరేషన్ ఎన్నికల 'సెగ' ఎటు దారితీస్తుందో చూడాలి.





మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | జిల్లా వార్తలు | DISTRICT NEWS | శుక్రవారం, హైదరాబాద్ | 30-01-2026 | ANN తెలుగు

# మేడారంలో 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత అభివృద్ధి పనులు

- రూ. 2500 కోట్లతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వన దేవతలను దర్శించుకున్న కేంద్ర మంత్రులు



**వరంగల్ మహా;** ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరైన మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ మహా జాతరలో భక్తుల తాకిడి గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన గురువారం మేడారంలో భక్తుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదుపాయాలను, అభివృద్ధి పనులను ద్విచక్ర వాహనం పై తిరుగుతూ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.

## మేడారంలో కేంద్ర మంత్రులు

మేడారంలో కొలువైన వనదేవతలను దర్శించుకునేందుకు గురువారం కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువాల్ ఓరం మేడారం సమ్మక్క-సారలమ్మ ఆలయానికి చేరుకోగా వారికి రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర ఘన స్వాగతం పలికారు. డోలు-డప్పు తో ఆలయ ప్రాంగణంలో పూజారులు, అధికారులు కేంద్ర మంత్రులకు స్వాగతం పలికారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కోటికి పైగా భక్తులు ఈ వన దేవతలను దర్శించుకుంటారని ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఇప్పటికే రామప్ప అభివృద్ధికి 140 కోట్లు కేటాయించడం జరిగిందని, చుట్టుపక్కల ప్రాంతాలను కూడా అభివృద్ధి చేసేందుకు కేంద్ర నిధులు కేటాయించడం తోపాటు మేడారంలో ప్రజలకు కావలసిన సదుపాయాలను శాశ్వత అభివృద్ధి పనులు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా 890 కోట్ల కేంద్రం నిధులతో ట్రైబల్ యూనివర్సిటీ సమ్మక్క సారలమ్మ గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం కొసం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చొరవతో అన్ని కుదిరితే త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపు 80 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని, సమ్మక్క గద్దె పైకి వచ్చే సమయానికి ఈ సంఖ్య కోటికి మించిన ఆశ్చర్య పడాల్సిన పనిలేదని ఆయన తెలిపారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ తదితర పొరుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారానికి తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

## మేడారంలో శాశ్వత అభివృద్ధికి 70 ఎకరాల విస్తరణ

మేడారం జాతర శాశ్వత అభివృద్ధి కోసం ఇప్పటికే 29 ఎకరాల భూమిని సేకరించామని, మరో 41 ఎకరాల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. మొత్తంగా సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో శాశ్వత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఈ ప్రాంతంలో శాశ్వతంగా కాటేజీలు, ఫంక్షన్ హాళ్లు, మరిన్ని మరుగుదొడ్లు, స్నానపు గదులు నిర్మించనున్నట్లు వివరించారు.

## బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సర్క్యూట్

దక్షిణ భారత కుంభమేళాగా పేరుపొందిన మేడారం జాతర ప్రాధాన్యతను మరింత పెంచేందుకు బాసర నుంచి భద్రాచలం వరకు రూ.2,500 కోట్ల వ్యయంతో టెంపుల్ సర్క్యూట్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధిలో మేడారం ఆలయాన్ని కూడా భాగంగా చేర్చనున్నట్లు ఆయన ప్రకటించారు.

## జంపన్న వాగు అభివృద్ధి ప్రణాళిక

మంత్రి సీతక్క ఆలోచన మేరకు జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రామప్ప, లక్నవరం, జంపన్న వాగు వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించే ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని, వాగుపై చెక్ డ్యామ్‌లు నిర్మించి శాశ్వత నీటి నిల్వకు పక్కా ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.

## మేడారానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం

మేడారం ప్రాంతానికి ఇప్పటికే ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని, దాని ప్రకారం అంతర్గత రోడ్ల అభివృద్ధి, ఏకో పార్కుల ఏర్పాటు, పర్యాటక సౌకర్యాల విస్తరణ కూడా చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.

## దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి

సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కేవలం ఈ రెండు రోజుల్లోనే దాదాపు 70 నుంచి 80 లక్షల మంది భక్తులు ఇప్పటికే దర్శనం చేసుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో అత్యంత తక్కువ సమయంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

గతంలో ఇరుకైన రోడ్ల కారణంగా ఇబ్బందులు ఉండేవని, ఈసారి ఫోర్‌లేన్ రోడ్లతో రాకపోకలు చాలా సులభమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత తాగునీటి వ్యవస్థతో పాటు భారీ సంఖ్యలో శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విస్తృతంగా చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ముఖ్యంగా

జాతర విజయవంతానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికార యంత్రాంగం తో పాటు మీడియా మిత్రులకు సీతక్క అభినందనలు తెలిపారు.

## శనివారం వనదేవతలు వనప్రవేశం

శనివారం సాయంత్రం 4 గంటలకు తల్లులు గద్దెల నుంచి తిరిగి వనప్రవేశం చేయనున్నారని, అప్పటివరకు భక్తులు ఓపికతో దర్శనాలు చేసుకోవాలని అంతేకాకుండా ఎంత సురక్షితంగా వచ్చారో అంతే సురక్షితంగా వారి వారి ఇండ్లకు చేరుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.





# పచ్చని అరణ్యంలో ఆధ్యాత్మిక శోభ

- మేడారానికి పోటెత్తిన జనం
- గద్దె పై కొలువుతీరిన సమ్మక్క
- మొక్కులు చెల్లించు కున్న డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు
- 90 లక్షలకు పైగా వన దేవతలను దర్శించు కున్న భక్తులు

**వరంగల్ మహా;** పచ్చని అరణ్య మంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది వన జాతరలో వెలసిన ఆధ్యాత్మిక శక్తి మేడారం, గిరిజన గుండెల్లో కొలువున్న వన దేవతలు సమ్మక్క, సారలమ్మ . శ్రీ సమ్మక్క, సారలమ్మ మేడారం మహా జాతర సందర్భంగా గురువారం సాయంత్రం ప్రభుత్వ లాంఛనాలతో ఆదివాసి సాంప్రదాయాల నడుమ గిరిజన పూజారులు రహస్య పూజలు నిర్వహించిన అనంతరం సమ్మక్క తల్లి గద్దె పై కొలువు తీరింది. ఇప్పటి వరకు దాదాపు 90 లక్షలకు పైగా భక్తులు వన దేవతలను దర్శనం చేసుకున్నారని అధికారులు అంచనా వేసారు. కోరిన కోర్కెలు తీర్చే కోట్లాది భక్తుల కొంగు బంగారం మేడారం లోని శ్రీ సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను భక్తుల నీరాజనాలు, శివసత్తుల మధ్య ఇవాళ భక్తులు దర్శించుకున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం ఉదయం సమ్మక్క సారలమ్మ లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వన దేవతలను దర్శించుకోవడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులు, పిసిసి చీఫ్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దంపతుల తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ మేడారం చేరుకోగా ఆదివాసీ సాంప్రదాయ కళాకారుల నృత్య ప్రదర్శన ద్వారా మంత్రులు దనసరి అనసూయ (సీతక్క), పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు. తదుపరి శ్రీ సమ్మక్క, సారలమ్మ లకు నిలువెత్తు బంగారం తో అమ్మవార్లకు మొక్కులు సమర్పించి సమ్మక్క సారలమ్మ లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వీరి తో పాటు తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డిజిపి విక్రమ్ సింగ్ మాన్ శ్రీ సమ్మక్క సారలమ్మ లకు నిలువెత్తు బంగారం సమర్పించి అమ్మవారిని దర్శనం చేసుకొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, గిరిజన సంప్రదాయాలకు అనుగుణంగా పూజారులు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని వారు మొక్కులు చెల్లించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయు ఆరోగ్యం, ఆనందం కలగాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, సమృద్ధిగా, శాంతియుతంగా వర్ధిల్లాలని అమ్మవార్లను మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆ చల్లని తల్లుల దీవెనలు కూడా ప్రజలందరి పై ఉండాలని వేడుకున్నామని వారు తెలిపారు.



# జీవిబిలలో ఉదయాన్నే చెత్త తరలింపు చేపట్టాలి

- ఆక్రమణలు తొలగించాలని ఆదేశం
- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్



**వరంగల్ మహా;** నగర పరిధి లోని గార్బేజ్ వర్నరబుల్ పాయింట్ (జీవిబి) లలో ఉదయం వేళల్లో చెత్త తరలింపు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా పరిధి లోని 11 వ డివిజన్ లో గల భద్రకాళి ఆలయ సమీపం తో పాటు బ్రాహ్మణ వాడ, ములుగు రోడ్డు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి శానిటేషన్, టౌన్ ప్లానింగ్ సంబంధిత అంశాలను ప్రత్యక్షం గా పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ భద్రకాళి ఆలయ ఆవరణ లో క్షేత్ర స్థాయిలో సందర్శించి స్మార్ట్ సిటీ రోడ్డు పై అక్రమంగా ఆక్రమించిన నిర్మాణాలను తొలగించాలని, అలాగే ఆ ప్రాంతం లో పేరుకు పోయిన చెత్త ను వెంటనే క్లియర్ చేయడం తో పాటు స్మార్ట్ రోడ్డు వెంట ఉన్న ఫుట్ పాత్ సమీపం లో ఉన్న పొదలను (బుషేష్) తొలగించాలని జవాన్ ను ఆదేశించారు. బ్రాహ్మణ వాడ ప్రాంతం లో ఇంటింటి చెత్త సేకరణ విధానాన్ని క్షేత్ర స్థాయి లో పరిశీలించిన కమిషనర్ తడి పొడి చెత్త సేకరణ ను పరిశీలించి స్వచ్ఛ ఆటో కు చెత్త ను వేరుగా అందించాలని స్థానికులకు సూచించారు. ఇదే ప్రాంతం లో నాలా ద్వారా ప్రభావితం అవుతున్న గృహాలను, పరిసరాలను సందర్శించి అక్రమం గా ఆక్రమించి నిర్మించిన గృహానికి నోటీసు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రధాన రహదారి పై గల గార్బేజ్ వర్నరబుల్ పాయింట్ (జీ వి బి) పాయింట్ ను పరిశీలించి ప్రతి రోజు ఉదయం సమయం లోనే చెత్త తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలని సానిటరీ సూపర్ వైజర్ ను ఆదేశించారు. ములుగు రోడ్ లో ఉన్న పెద్ద నాలా బ్లాక్ అవడం వల్ల మురుగు నీరు రోడ్డు పైకి చేరు తున్నందున ఆ ప్రాంతంలో ఆక్రమణలు ఉంటే ర్యాంపు లను తొలగించి నీరు సాఫీగా వెళ్ళిపోయేలా డ్రైన్ లను క్లీన్ చేయాలని, రోడ్డు పైన చెత్త వేసిన వారికి జరిమానాలు విధించాలని ఈ సందర్భం గా కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజా రెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఏ సి పి ప్రశాంత్ డి ఈ రాజ్ కుమార్ రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీనివాస్ నరేందర్ పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలను త్వరగా తరలించండి

- నగర మేయర్, గుండు సుధారాణి
- పనుల పురోగతిని కమిషనర్ తో కలిసి పరిశీలన

**వరంగల్ మహా;** విద్యుత్ స్థంభాల తరలింపు పనులు త్వరగా చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం భద్రకాళి బండ్ పై కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ప్రత్యక్షం గా పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భద్రకాళి బండ్ పై మిగిలి పోయిన సివిల్ పనులతో పాటు ఎలక్ట్రికల్ పనులను వేగవంతం గా పూర్తి చేయాలని అధికారులకు సూచించి,ర్యాంపు పనులను పార్కింగ్ పనులను మేయర్ కమిషనర్ లు పరిశీలించిన అనంతరం రోడ్డు వైపు ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేలా ఎన్ పి డి ఎల్ వారితో సమన్వయం చేసుకొని తొలగింపు చేపట్టాలని మేయర్ ఎలక్ట్రికల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ, ఈ ఈ మాధవి లత, డి ఈ రాగి శ్రీకాంత్, ఏ ఈ నరేష్, ఎన్ పి డి సి ఎల్ ఏఈ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళి తప్పక పాటించాలి



- హన్మకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్
- నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**హన్మకొండ మహా;** నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటించాలని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా పరకాల పురపాలక సంస్థలో 22 వార్డులకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పురపాలక సంస్థ కార్యాలయంలో కొనసాగుతుండగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. 11 వార్డులకు ఒకటి చొప్పున మొత్తం 22 వార్డులకు గాను నామినేషన్ల స్వీకరణకు రెండు కౌంటర్లను ఏర్పాటు చేసి అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరిస్తుండగా వాటి వివరాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పురపాలక కమిషనర్ అంజయ్య, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్లు, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సందేహాల నివృత్తి, సహాయం కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసి రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ కు పురపాలక కమిషనర్ వివరించారు. రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ మెటీరియల్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు, ఈ ప్రక్రియకు సంబంధించిన వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, టిపిఎస్ ఖురేషి, టీపిఓ సందీప్ రెడ్డి, ఏఈ రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క తల్లి ఆగమనం అద్భుత ఘట్టం

- జిల్లా ఎస్పీ ఏకే 47 తో మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు సమ్మక్కకు అధికారికంగా స్వాగతం

**వరంగల్ మహా;** వరాల తల్లి భక్తుల కొంగుబంగారం వనదేవత సమ్మక్క తల్లి చిలుకల గుట్ట నుంచి మేడారానికి కుంకుమ భరణి సమ్మక్క ప్రతి రూపాన్ని పూజారులు గద్దెలపైకి తీసుకుని వస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ ఏకే 47 తో మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపి సమ్మక్కకు అధికారికంగా స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, , జిల్లా కలెక్టర్ దివాకర్ స్వాగతం పలికారు. జనవరి 29 వ తేదీ రాత్రి 9 గంటల వరకు సమ్మక్క గద్దె పైకి చేరుకుంది. తల్లి రాకకోసం లక్షల మంది భక్తులు ఎదురు చూస్తున్నారు. తల్లుల రాక సందర్భంగా ఎదురుకోళ్లు ఇచ్చేందుకు భక్తులు సిద్ధంగా ఉన్నారు. ఉదయం కంకవనం తెచ్చి గద్దెపై పెట్టిన పూజారులు చిలుకల గుట్టకు వెళ్లి రహస్య ప్రాంతంలో కుంకుమ భరిణెరూపంలో ఉన్న సమ్మక్కను తీసుకొని బయల్దేరారు. ఈ సమయంలో దేవత పూజారిని ఆవహిస్తుంది. సమ్మక్క వచ్చే సమయంలో భక్తులు తాకేందుకు యత్నిస్తారు. దీనిని నివారించడం తోపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా నాలుగు అంచెల భద్రతను పోలీసు యంత్రాంగం ఏర్పాటు చేశారు.



## కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లాలో వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424, ఫోన్ నెంబర్ 0870 2530812, వాట్స్ ఆప్ నంబర్ 9154252936 లకు కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు. కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిశీలిస్తూ, పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు నేడు సెలవు

**వరంగల్ హన్మకొండ మహా;** మేడారం మహా జాతర సందర్భంగా ఈ నెల 30వ తేదీ (శుక్రవారం) జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యా సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ స్థానిక సెలవుకు బదులుగా ఫిబ్రవరి 14వ తేదీ (రెండవ శనివారం) ను పనిదినంగా పరిగణించనున్నట్లు కలెక్టర్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు, విద్యా సంస్థల యాజమాన్యాలు ఈ విషయాన్ని గమనించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.




## పోలీసుల ముందస్తు చర్యల పై భక్తుల హర్షం

**హన్మకొండ మహా;** గతంలో మేడారం జాతర సమయంలో వాహనాల రద్దీ కారణంగా ఎంతో కొంత సమయం వాహనాలు రోడ్ల పై నిలిచి పోవడం వల్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగేదని కాగా ప్రస్తుతం మేడారం జాతరలో పోలీసులు తీసుకున్న ముందస్తూ చర్యలతో ట్రాఫిక్ జామ్ సమస్యకు చెక్ పెట్టడం జరిగింది. ప్రధానంగా ట్రాఫిక్ ఇంచార్జ్ గా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ నిరంతరం మేడారం వెళ్ళే మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణకై నియమించిన పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు పై స్వయంగా వరంగల్ సీపీ క్షేత్ర స్థాయిలో సమీక్షా చేస్తూ నిరంతరం పోలీసులను అప్రమత్తం చేయడం జరుగుతోంది.

# యువ ఓటర్ల చేతిలోనే దేశ భవిష్యత్తు

- కాజీపేట ట్రాఫిక్ సిఐ పిట్టల వెంకన్న
- ఘనంగా యువ ఓటర్ల అవగాహన సదస్సు, ర్యాలీ

**హన్మకొండ మహా;** ఓటు ద్వారా మంచి పాలకులను ఎన్నుకొని, దేశ భవిష్యత్తు నిర్ణయించేది యువ ఓటర్లేనని కాజీపేట ట్రాఫిక్ సిఐ పిట్టల వెంకన్న అన్నారు. ఫాతిమా నగర్ లోని సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాలలో మేరా యువభారత్ డిపార్ట్మెంట్ , యువజన వ్యవహారాల శాఖ , భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో యువ ఓటర్లకు ఓటు వినియోగం పై అవగాహన తో పాటు ర్యాలీని నిర్వహిం చండం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సింగ్ కాలేజ్ సుపిరియర్ ఆఫీసర్ జ్యోతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన వెంకన్న మాట్లాడుతూ యువ ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అదేవిధంగా హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సరైన అర్హత పత్రాలు లేకుండా, మద్యపానం సేవించి వాహనాన్ని నడపడం , ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడటం నేరమని, వారి పై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కొత్త ఓటరుగా నమోదు చేసుకున్న ఐదుగురు యువ ఓటర్లను సన్మానించి, అభినందిం చారు. అనంతరం కాళోజీ నారాయణరావు యూ నివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, దేశ భవితవ్యం యువత చేతిలోనే ఉందని, యువకులు ఈ దేశ పురోగతిలో భాగస్వాములు కావాలని సూచించారు. తదనంతరం కాళోజి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న , మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల




పచ్చ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించగా, ఈ ర్యాలీ కళాశాల నుండి విద్యార్థులు "నా ఓటు-నా హక్కు, ఓటు మన చేతిలో వజ్రాయుధం, ఓటును అమ్ముకోకు - ఓటును నమ్ముకో" అంటూ నినాదాలు చేస్తూ ఫాతిమా నగర్ కూడలి వద్దకు చేరుకొని ఓటర్లకు ఓటు ప్రాధాన్యం పై అవగాహన కల్పిస్తూ అంతా కలిసి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, పాల్గొన్నారు.

# జిల్లాలో జంతు సంక్షేమ పక్షోత్సవాలు

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ మహా;** జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లాలో అనేక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా జంతు హింస నివారణ సంఘం చైర్మన్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జనవరి 16 నుండి 31, 2026 వరకు తెలంగాణ రాష్ట్ర జంతు సంక్షేమ సంస్థ ఆర్థిక సహకారంతో, ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయితీలు, ప్రజాప్రతినిధులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశామని తెలిపారు. జిల్లాలోని గొర్రెలు మరియు మేకలకు మశూచి వ్యాధి నివారణకు 1,33,236




టీకాలు వేసినట్లు తెలిపారు. అలాగే 13 గ్రామాల్లో ఆడ పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధుల నివారణకు ప్రత్యేక చికిత్సా శిబిరాలు నిర్వహించి 947 పశువులకు వైద్య సేవలు అందించామని వివరించారు. అదేవిధంగా కుక్కలకు యాంటీరేబిస్ టీకాలు కూడా వేయించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా జంతు హింస నివారణ సంఘం కమిటీ సమావేశం నిర్వహించగా, వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి జంతు హింసను అరికట్టాలని నిర్ణయించారు. సమావేశంలో జంతు హింస నివారణ కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. జంతు సంక్షేమం మరియు జంతు హింస నివారణ ప్రతి పౌరుని బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి జీవిపై దయ, కరుణ చూపుతూ వాటి బాధలను తగ్గించేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య & పశు సంవర్ధక శాఖ అధికారి బాలకిషన్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో వసుమతి, డిపిఓ కల్పన, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శోభన్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఈ కక్ష సాధింపు చర్యలు

- కెసిఆర్ జోలికి వస్తే
- కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుంది.
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్.

**రాజేంద్రనగర్ మహా ;** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడంతో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో రోజు రోజుకీ పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ ఆరోపించారు. శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నా యక త్వంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల్లో మరింత బలపడుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే కేసీఆర్‌ని, ఆయన కుటుంబ సభ్యులను సిట్ విచారణ పేరుతో రాజకీయంగా వేధించే ప్రయత్నం చేస్తున్నారని అయిన విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో రాజకీయ నాయకులకు ఎలాంటి సంబంధం ఉండదని, పార్లమెంట్ సాక్షిగా దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ స్పష్టంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అయి నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం సిట్‌ను పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటుంది. ఫోన్ ట్యాపింగ్‌పై ఎటువంటి ఫిర్యాదులు లేకుండా, ఆధారాలు లేకుండా నోటీసులు జారీ చేయ డం రాజకీయ వేధింపులకే నిదర్శనం అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాలు కైవసం చేసుకుంటుందనే భయంతోనే, తెలంగాణ రాష్ట్రాన్ని సాధిం చిన నాయకుడు కేసీఆర్ కి నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అవినీతి, కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ సిట్ పేరుతో విచారణ అనే డ్రామాని కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తుంది. తెలంగాణ ప్రజలు రాజకీయంగా చైతన్య వంతులు ఈ కపట నాటకాలను గమనిస్తున్నారు, తగిన సమయంలో సరైన గుణపాఠం చెబుతారు.

## మున్సిపల్ ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్ ఓటమి ఖాయం

**ఆమనగల్లు, మహా:** మున్సిపల్ ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల ఓటమి ఖాయమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, మాజీ గిడ్డంగుల చైర్మన్ రజిని సాయి చంద్ లు చెప్పారు. గురువారం ఆమనగల్లులో సంఘ సేవకులు పాపిశెట్టి రాము శ్వేత, విటాయిపల్లి కి చెందిన బిజెపి నాయకురాలు పద్మ జగదీష్ లు బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అందుకే సమాజ సేవ చేస్తున్న రాము శ్వేత దంపతులు పార్టీలో చేరారని వివరించారు. మున్సిపాలిటీ కి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము.గత 35సం,, లుగా రాజకీయాలకు అతీతంగా కల్వకుర్తి నియోజకవర్గంలో అనేక ప్రజా సేవలు,విద్యా రంగంలో,పేద ప్రజలను ఆదుకుంటూ ముందుకు సాగుతున్నారని, దాంతో పార్టీలో చేరిన రాము ను ఆమనగల్లు




మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా వారు ప్రకటించారు. అనంతరం ఆయన ఐదో వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా, పదవ వార్డు అభ్యర్థిగా పద్మ జగదీష్, తొమ్మిదవ వార్డు సయ్యద్ ఖలీల్ లు తమ నామినేషన్లు దాఖలు చేశారు.








## పట్నం ఎన్నికల్లో జనసేన పోటీ

- జనసేన పార్టీతో మహిళ అభ్యర్థులు

**రంగారెడ్డి జిల్లా మహా:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో జనసేన పార్టీ కార్యకర్తలు, ఎన్నికలలో కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేయడం జరుగుతుంది. జనసేన ఆవిర్భావం జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు జనసేన అభ్యర్థులు ఏ ఎన్నికలలోనూ పాల్గొనలేదని తెలిసింది. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో భాగంగా 17, 18 వార్డులలో ఇద్దరు మహిళలు పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ పై అభిమానంతో జనసేన పార్టీలో చేరడం జరిగిందని, అభిమానులమే కాకుండా ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు.



## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ కె.శ్రీనివాస్

**మొయినాబాద్ మహా:** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మార్సీహెచ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ కె.శ్రీనివాస్ పరిశీలించారు. గురువారం నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాటులో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు అనుసరిస్తున్న విధానాలను మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ ను జిల్లా అడిషనల్ కలెక్టర్ కె.శ్రీనివాస్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి నామినేషన్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు చర్యలు చేపట్టాలని, అధికారులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ కె.శ్రీనివాస్ సూచించారు.

# బార్ కౌన్సిల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

- **203 మంది అభ్యర్థులతో రేపు పోలింగ్**



**హైదరాబాద్ మహా :** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు రేపు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 203 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. న్యాయవాదుల సంక్షేమం, వృత్తి గౌరవం, న్యాయవ్యవస్థ బలోపేతానికి ఈ ఎన్నికలు అత్యంత కీలకమైనవిగా భావించబడుతున్నాయి. బార్ కౌన్సిల్ ఎన్నికలు కేవలం ప్రతినిధుల ఎంపిక మాత్రమే కాకుండా, న్యాయవాదుల భవిష్యత్తును నిర్ణయించే ప్రక్రియగా పలువురు సీనియర్ న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల సామర్థ్యం, అనుభవం, సమస్యలను పరిష్కరించే దృక్పథం ఆధారంగా ఓటు వేయాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు. ఈ ఎన్నికల్లో న్యాయవాదుల ఎదుర్కొంటున్న సమస్యలు ప్రధాన అంశాలుగా నిలిచాయి. సంక్షేమ నిధుల పరిరక్షణ, యువ న్యాయవాదులకు ఉపాధి అవకాశాలు, కోర్టుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, వృత్తి భద్రత, న్యాయవాదులపై దాడుల నివారణ వంటి సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలు అందించగల అభ్యర్థులే నాయకత్వం వహించాల్సిన అవసరం ఉందని న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి న్యాయవాది వేసే ఓటు చాలా విలువైనది (Vote Value) అని, ఒక్క ఓటే బార్ కౌన్సిల్ భవిష్యత్తును మార్చే శక్తి కలిగి ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. కాబట్టి భావోద్వేగాలకు లోనుకాకుండా, వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితం కాకుండా, వృత్తి హితాన్ని దృష్టిలో పెట్టుకుని ఓటింగ్‌లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. న్యాయవాదుల సమస్యలను అర్థం చేసుకుని, వాటికి ప్రాయోగిక పరిష్కారాలు చూపగలిగే అభ్యర్థులను ఎన్నుకుంటేనే బార్ కౌన్సిల్ మరింత బలంగా మారుతుందని, తద్వారా రాబోయే తరాల అడ్వకేట్లకు సుస్థిరమైన భవిష్యత్ అందుతుందని వారు పేర్కొన్నారు. రేపు జరగనున్న బార్ కౌన్సిల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేందుకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.



## ఎన్నికల నిబంధనల ప్రకారమే ఎన్నికల నిర్వహణ

- **ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని**
- **జిల్లా ఎన్నికల అధికారి సి నారాయణరెడ్డి**
- **జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలో ఎన్నికల సందడి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయడం జరిగినదని, ఎన్నికలకు సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, ఈ కంట్రోల్ రూమ్ లో (24) గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, పిర్యాదులను రికార్డ్ చేస్తూ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు మున్సిపల్ ఎన్నికలు-2026కు సంబంధించి ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# షాద్ నగర్ లో విస్తృత కార్డన్ సెర్చ్ ఆపరేషన్

- **సరైన పత్రాలు లేని 35 బైకులు సీజ్. పలు కేసులు నమోదు.**




**షాద్ నగర్. మహా,** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఈశ్వర్ కాలనీ ప్రాంతంలో ఏసీపీ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఏసీపీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ... ప్రజల్లో శాంతి భద్రత బావం పెంపొందించడంతో పాటు ఎన్నికల నేపథ్యంలో అదేవిధంగా ముందస్తు శాంతిభద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. తనికీల్లో భాగంగా సరైన పత్రాలు లేని 35 బైకులను సీజ్ చేసినట్లు వారిపై కేసులు నమోదు చేసినట్లు, మరో 2 ఎక్సయిజ్ కేసులు, ఒక గుట్కా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టణంలోని కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని అనుమానాస్పద సితిలో ఉన్న వ్యక్తులు గాని తారసపడినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు.తనికీల్లో సుమారు 90 మంది సిబ్బంది పాల్గొన్నారు.



## విష్ణు సహస్రనామస్తోత్ర పారాయణం

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండల పరిధిలోని ముచ్చింతల్ శ్రీరామనగర్‌లో మాఘమాస ఏకాదశి సందర్భంగా సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం గురువారం ఘనంగా నిర్వహించారు. సమతా మూర్తి ప్రాంగణంలో శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి స్వీయ ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారు మాట్లాడుతూ, బీష్మ ఏకాదశి రోజున విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేయడం ఆధ్యాత్మికంగా ఎంతో శ్రేయస్కరం అని తెలిపారు. అలాగే రేపటి నుంచి నాలుగవ సమతా కుంభ్-2026 ప్రారంభమవుతుందని, జనవరి 30 నుంచి ఫిబ్రవరి 9 వరకు 11 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

# కెసిఆర్‌పై రాజకీయ కుట్ర

- **మునిసిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో సిట్**
- **తుమ్మల వెంకటరెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు**



**వలిగొండ జనవరి 29 మహా న్యూస్ :** రేవంత్ రెడ్డి రాజకీయ దివాలా కోరుతనమే మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ జాతిపిత కెసిఆర్ పై సిట్ వేయడం రాజకీయ కుట్రలో భాగమే అని వలిగొండ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి అన్నారు గురువారం మహా న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ పరిపాలన చేతకాక ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే కెసిఆర్ పై బిఆర్ఎస్ నాయకులపై సిట్ పేరుతో కేసులు పెట్టి వేధించడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు స్వరాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేసి దశాబ్ద కాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన నాయకుడు కేసీఆర్ అని ఆయన అన్నారు ఎన్ని కేసులు పెట్టినా కెసిఆర్ సైనికులు భయపడారని ఎద్దేవ చేశారు

# ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా

- **ఆదామరచి ప్రయాణిస్తే ఇక అంతే సంగతులు**
- **రాత్రి సమయంలో ప్రమాదం జరిగితే ప్రాణాలు పోయే పరిస్థితి**



**వలిగొండ జనవరి 29 మహా న్యూస్ :** వలిగొండ మండలంలోని చిత్తాపురం క్రాస్ రోడ్డు నుండి చిత్తాపురం గ్రామంలోకి వెళ్లి దారి వెంట క్రాసింగ్ కు కొద్ది దూరంలోనే రోడ్డు పక్కనే పెద్ద గొయ్యి ఏర్పడి నోరు తెరుచుకొని ప్రమాద గుహగా ఉండడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు వాహనదారులు ఆదమరిస్తే అంతే సంగతులు ప్రాణాలు పోయే పరిస్థితులు కానీ ప్రాణాలు పోతే కానీ అధికారులు పట్టించుకోరా అని ప్రజలు వాపోతున్నారు నూతనంగా గెలిచిన సర్పంచులు అయినా అధికారులైన వెంటనే గొయ్యిని పూడ్చి వాహనదారులకు ప్రయాణికులకు ప్రమాదాలు జరగక ముందే ప్రాణ నష్టం జరగకముందే గొయ్యిని పూడ్చాలని ప్రజలు మొర పెట్టుకుంటున్నారు

## ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఇప్పించండి

**వలిగొండ జనవరి 29 మహా న్యూస్** వలిగొండ మండలంలోని అరూర్ గ్రామానికి చెందిన పోలెపాక అండాలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని ఇల్లు కట్టి స్లాబ్ పోసినప్పటికీ నేటి వరకు ఒక లక్ష రూపాయలు మాత్రమే బిల్లు వచ్చిందని మిగతా బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని పోలేపాక అండాలు చెమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు తాము అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నామని కానీ నేటి వరకు బిల్లులు రాకపోయేసరికి ఇబ్బందులు అవుతున్నాయని అధికారులు వెంటనే బిల్లులు వచ్చేలా చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు

### హౌసింగ్ ఏఈ వివరణ

పోలేపాక అండాలు ఇంటి బిల్లు తొందరలోనే వస్తాయని తాము పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామని వలిగొండ హౌసింగ్ ఏఈ కిరణ్ గురువారం మహా న్యూస్ ప్రతినిది తో మాట్లాడుతూ తెలిపారు

# చిరుధాన్యాలు వాటి విలువాధరిత ఉత్పతుల పై యువతులకు, మహిళలకు 2 రోజుల శిక్షణ



**హుజూర్ నగర్ మహా** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో చిరుధాన్యాలు వాటి విలువాదారిత ఉత్పత్తులపై యువతులకు మహిళలకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని యన్. సుగంధి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రారంభించారు. ఈ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేవీకే ఇంచార్జ్ ప్రోగ్రామ్ కోఆర్డినేట్ డి. నరేష్ మహిళలను, యువతులను ఉద్దేశించి చిరుధాన్యాల వలన కలిగే లాభాలు, చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారీ చేసుకొని మన ఆరోగ్యం కొరకు ఆహారంలో భాగంగా ఉపయోగించు కోవాలని మరియ దీనిని మార్కెటింగ్ చేపట్టడం ద్వారా యువత స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చునని తెలియజేశారు.అనంతరం యన్ సుగంధి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మాట్లాడుతూ చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటి పోషకవిలువలు తెలియజేసి వాటితో వివిద రకాల విలువాదారిత ఉత్పత్తులు అయిన బిస్కెట్స్, కేక్, లడ్డు, మురుకులు మొదలైన వాటి తయారీ విధానాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి. అక్షిత్ మరియు హుజుర్ నగర్ మహిళ మండలి అధ్యక్షురాలు అరుణ, లలిత టైలరింగ్,కంప్యూటర్ టీచర్స్ హుజూర్ నగర్ సూర్యాపేటకు చెందిన 35 మంది మహిళలు,యువతులు పాల్గొన్నారు.



## రెండవ రోజు జోరుగా నామినేషన్లు

**ఆమనగల్లు,మహా:** ఆమనగల్లు మున్సిపాలిటీకి నిర్వహిస్తున్న ఎన్నికలలో రెండవ రోజు భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. గురువారం మున్సిపాలిటీ లోని 15 వార్డులకు గాను 41 నామినేషన్లు దాఖలు అయినట్లు కమిషనర్, జిల్లా ఉప ఎన్నికల అధికారి శంకర్ తెలిపారు. మున్సిపాలిటీకి రెండు రోజుల లో మొత్తం 49 నామినేషన్లు దాఖలైనట్లు ఆయన వివరించారు.15 వార్డులకు గాను నామినేషన్ దాఖలకు ఐదు కౌంటర్లు ఏర్పాటు చేశారు.నామినేషన్ల స్వీకరణకు ఎపిఓలు, పిఓ లు 14 మందిని నియమించారు.నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు.



## పట్నంలో నామినేషన్ల పర్వం

- **ఒకే రోజు 74 నామినేషన్లు**
- **ఎన్నికలలో అభ్యర్థుల పోటాపోటీ**
- **నామినేషన్లకు నేడు ఆఖరి రోజు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికలలో పదవ వార్డు ఖానాపూర్ గ్రామం నుంచి, కాంగ్రెస్ పార్టీ తరపున, కౌన్సిలర్ అభ్యర్థిగా దొంతరమోని భార్గవి రాజు, భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొని, భారీ ర్యాలీగా బయలుదేరి, మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.

### *ఒకే రోజు 74 నామినేషన్ల దాఖలు....*

రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో, పలు పార్టీల నుంచి, స్వతంత్రంగా ఎన్నికల పోటీల్లో పాల్గొంటున్న అభ్యర్థులు, బ్యాండ్ మోతలతో, డబ్బు చప్పులతో భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహిస్తూ, పోటాపోటీగా నామినేషన్లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం 74 నామినేషన్ ఫారంలు దాఖలైనట్లు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. నేటితో నామినేషన్లు ప్రక్రియ ముగియనున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. అభ్యర్థులు నేటి సాయంత్రం ఐదు గంటలలోపు నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం ఉందని సూచించారు.



## రేడియల్ రింగ్ రోడ్డుతో సర్వం కోల్పోతున్నాం

- **శ్రీశైలం అనే రైతు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునే ప్రయత్నం**
- **అయినా ఆగని సర్వే**

**రాజేంద్రనగర్ మహా ;** రేడియేల్ రింగ్ రోడ్డులో సర్వం కోల్పోతున్నాము. శంషాబాద్ మండలం రామాంజా పూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో రేడియల్ రింగ్ రోడ్ కోసం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. గురువారం రామాంజపూర్ రెవెన్యూలో, అధికారులు సర్వే నిర్వహిస్తుండగా శ్రీశైలంసాగర్ అనే రైతు రేడియాల్ రింగ్రోడ్ తో తనకు ఉన్న సర్వం కోల్పోతున్నాం. తనకు ఉన్న పొలం రెండు ఎకరాల తో పాటు ఉమ్మడిగా ఉన్న 5 ఎకరాలు పూర్తిగా సర్వేలో పోతుందిని ఆందోళన చెంది వెంట తెచ్చుకున్న పెట్రోల్ని పోసుకుని నిప్పంటించుకునే ప్రయత్నం చేశాడు. వెంటనే చుట్టూ ముట్టిన రైతులు పోలీసులు అతని వారించి అక్కడి నుంచి తీసుకెళ్లారు. దీంతో రామాంజపూర్ రెవెన్యూ పరిధిలో సర్వేను నిలపకుండా పూర్తి చేశారు. ప్రాణం కంటే ఎక్కువగా చూసుకున్న తమ పొలాలను వదిలే ప్రసక్తి లేదు. రేడియల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ ను వెనక్కి తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.



## రెండో రోజు నామినేషన్ల జోరు

**మొయినాబాద్ మహా:** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రెండవ రోజు ప్రశాంతంగా కొనసాగింది. రెండవ రోజు నామినేషన్‌లో భాగంగా మొత్తం 26 వార్డులకు గాను 77 నామినేషన్లు స్వీకరించబడ్డాయి. ఎన్నికల కమిషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా నిర్వహించబడింది. మొదటి రోజు స్వీకరించిన నామినేషన్లను కలుపుకుని, ఇప్పటివరకు మొత్తం 83 నామినేషన్లు మొయినాబాద్ మున్సిపాలిటీలో అధికారికంగా నమోదు అయ్యాయి. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా నామినేషన్లు దాఖలు చేయడం ద్వారా ఎన్నికల వాతావరణం క్రమంగా వేడెక్కుతోంది. మహిళలు, యువత, అనుభవజ్ఞులైన అభ్యర్థులు సమానంగా పోటీలోకి దిగడం ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యాన్ని సూచిస్తోంది.




# డబ్బు కోసమే తప్పుడు వార్తలు

నుషుల మనో భావాలు రక రకాలుగా ఉంటాయి. ఇక సినీ తారల అభిప్రాయలు సందర్భానుసారంగా ఉంటాయని చెప్పవచ్చు. కొందరు తమపై వచ్చే విమర్శలను స్వాగతిస్తున్నామంటారు. మరి కొందరు వదంతులను ఎంజాయ్ చేస్తున్నామంటారు. ఇంకొందరు సీరియస్‌గా రియాక్ట్ అవుతుంటారు. ఇందుకు మన కథానాయకిలు అతీతంగా కాదు. అలా నటి రష్మిక మందన్నా(Rashmika Mandanna) కూడా వదంతులపై స్పందించారు. ఈ కన్నడ బ్యూటీ మాతృభాషలో నటించిన తొలి చిత్రం తరువాత నుంచే వివాదాల్లో చిక్కుకున్నారనే చెప్పాలి. ఆ తరువాత కూడా తన వివాదాస్పద వ్యాఖ్యలతో విమర్శలకు గురయ్యారు. ఆ తరువాత ప్రేమ వ్యవహారంలో వైరల్ అయ్యారు. విషయం ఏమిటంటే ఇవేవీ ఈ భామ కెరీర్‌కు ఎఫెక్ట్ అవ్వలేదు. అదే సమయంలో అవన్నీ ఈమెకు ప్లస్ అయ్యాయనే చెప్పాలి. అందుకే శాండిల్ వుడ్ వైయా టాలీవుడ్, కోలీవుడ్‌లోనూ దాటి బాలీవుడ్‌లోనూ వరుస విజయాలను సాధిస్తూ నేషనల్ క్రష్‌గా వెలిగిపోతున్నారు. ప్రస్తుతం తెలుగులో రెండు చిత్రాలతో పాటూ హిందీలోనూ నటిస్తూ బిజీగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తన గురించి వైరల్ అవుతున్న రకరకాల ట్రోలింగ్స్‌పై స్పందించిన రష్మిక మందన్నా అసత్య ప్రచారాలపై ఎందుకు వివరణ ఇవ్వాలని ప్రశ్నించారు. అలాంటి విషయాలపై స్పందిస్తే వారిని ప్రోత్సహించినట్లే అవుతుందన్నారు. కొందరు డబ్బు కోసమే అలాంటి నిరాధారమైన వార్తలు రాస్తున్నారని అన్నారు. అలాంటి ముఖం తెలియని వారికి వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. తాను ఎప్పుడూ ఒకేలా ఉంటున్నానని నటి రష్మిక మందన్నా పేర్కొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com